జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 12 సంచిక 272 విశాఖపట్నం | శుక్రవారం 18 జూన్ 2021 | 8 పేజీలు | వెల : 5.00


# నూతన విద్యా విధానంతో ఎనలేని మేలు:జగన్



అమరావతి,జూన్ 17, ప్రజాపాలన ప్రతినిధి: విద్యాశాఖ, అంగన్‌వాడీల్లో నాడు-నేడుపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నూతన విద్యా విధానంపై సమీక్షించిన సీఎం.. నూతన విద్యా విధానం అమలు కోసం కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. రెండేళ్లలో కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, దీని కోసం అయ్యే ఖర్చుతో వివరాలు తయారు చేయాలని సీఎం ఆదేశించారు. నూతన విద్యా విధానం వల్ల ఉపాధ్యాయులకు, పిల్లలకు ఎనలేని మేలు జరుగుతుందని.. ఇప్పటివారికే కాదు, తర్వాత తరాలకు విశేష ప్రయోజనం కలుగుతుందని సీఎం అన్నారు. ఉపాధ్యాయుల్లో, ఇతర భాగస్వాముల్లో అవగాహన, చైతన్యం కలిగించాలని సీఎం సూచించారు. నూతన విద్యా విధానంవల్ల జరిగే మేలును వారికి వివరించాలన్నారు. మండలానికి ఒకటి లేదా రెండు జూనియర్ కాలేజీలు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆట స్థలం లేని స్కూళ్లకు నాడు-నేడు కింద భూమి కొనుగోలు, వచ్చే ఏడాది నుంచి విద్యా కానుకలో అదనంగా స్పోర్ట్స్ దుస్తులు, షూ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ ఏమన్నారంటే..

స్కూళ్లు,అంగన్వాడీల్లో ఒక్క ఉద్యోగిని కూడా తొలగించడం లేదు.

ఒక్క సెంటర్‌ను కూడా మూసివేయడం లేదు.

ఈ రెండు అంశాలను పరిగణలోకి తీసుకునే మనం మార్పులు చేస్తున్నాం.

రెండు రకాల స్కూళ్లు ఉండాలన్నది మన లక్ష్యం.

పీపీ1, పీపీ2, ప్రీపరేటరీ క్లాస్, ఒకటి, రెండు తరగతులు ఒకటిగానూ ఉంటారు.

వీరందరికీ కిలోమీటరు పరిధిలోపు వీరికి స్కూలు ఉంటుంది.

మిగిలిన తరగతులు అంటే.. 3 నుంచి10 వ తరగతి వరకూ సమీపంలోనే ఉన్న హైస్కూల్‌పరిధిలోకి తీసుకురావాలి.

ఆ స్కూలు కూడా కేవలం 3 కి.మీ పరిధిలో ఉండాలి.

ఉపాధ్యాయుడు, విద్యార్ధి నిష్పత్తి హేతుబద్ధంగా ఉండడం అన్నది ఈ విధానంలో ప్రధాన ఉద్దేశం.

నలుగురు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు లేదా ఎక్కువ సంఖ్యలో ఉన్న పిల్లలకు ఒకరే ఉపాధ్యాయుడు ఉండడం సరికాదు.

ఒకే ఉపాధ్యాయుడు అన్ని సబ్జెక్టులు బోధించే విధానం సరికాదు.

ఫౌండేషన్ కోర్సులో ఇది చాలా అవసరం

ఎందుకంటే 8 సంవత్సరాలలోపు పిల్లల మానసిక వికాసం చాలా అవసరం

8 సంవత్సరాలలోపు పిల్లల్లో నూరుశాతం మెదడు అభివృద్ధి చెందుతుంది.

ఆ వయస్సులో వారిలో నైపుణ్యాలను మెరుగుపర్చాలి

ఈ వయస్సులో ఉన్న పిల్లల సంఖ్యకు తగినట్టుగా ఉపాధ్యాయులు ఉండాలి

3 కిలోమీటర్ల లోపు హైస్కూల్ పరిధిలోకి తీసుకొచ్చే కార్యక్రమం ఎవరూ వేలెత్తి చూపేదిగా ఉండకూడదు

అలాగే ఒకేచోట ఎక్కువ క్లాస్ రూంలు పెట్టడం సరికాదు

ఎన్ఈపీ(నేషనల్ ఎడ్యుకేషన్ ప్లాన్) ప్రకారం.. నాణ్యమైన విద్య, నాణ్యమైన బోధన, నాణ్యతతో కూడిన మౌలిక సదుపాయాలు కల్పన మన లక్ష్యం.

ఆ మేరకు పిల్లలకు విద్య అందించేదిగా మన విద్యా విధానం ఉండాలి.

మనం చేస్తున్న పనులన్నీ కూడా తలెత్తుకుని చేస్తున్న పనులు. తలదించుకుని చేస్తున్న పనులు కావు.

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి. ఉపాధ్యాయులుకు మంచి జరుగుతుందని చెప్పండి

పిల్లలకు కూడా మంచి జరుగుతుందని వివరించండి.

నూతన విద్యావిధానంలో ఒక స్కూల్ మూతపడ్డం లేదు

ఒక్క ఉపాధ్యాయుడ్ని కూడా తీసేయడం లేదు.

అంతిమంగా అదే సందేశం పోవాలి

ఇంగ్లీషు మీడియంలో చెప్పాలని ఆరాటపడుతున్నాం

పిల్లలకు మంచి విద్య అందించాలని తపన పడుతున్నాం..

చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

పెద్ద ఎత్తున డబ్బులు వెచ్చిస్తున్నాం

ముందు తరాలకు మేలు జరిగేలా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నాం.

ఇదే విషయాన్ని చెప్పండి.

ప్రస్తుతం విద్యావ్యవస్థను అభివృద్ధి చేస్తున్నాం, గొప్ప కార్యక్రమం చేపడుతున్నాం, సానుకూల దృక్పథంతో పనిచేయండి.

నూతన విద్యావిధానంపై అందరిలో అవగాహన, చైతన్యం కలిగించండి.

ఎవరైనా సందేహాలు వ్యక్తంచేస్తే అధికారులు వారికి తగిన సమయం కేటాయించి వారి సందేహాలు తీర్చండి

ఉన్నతాధికారులు చిరునవ్వు, ఓపికతో వారికి కొత్త విద్యావిధానం లక్ష్యాలను, దానివల్ల కలిగే ప్రయోజనాలను వివరించండి.

భాగ స్వాములైన టీచర్లను, ప్రజాప్రతినిధులను అందరినీ పరిగణలోకి తీసుకుని వారికి వివరాలు తెలియజేసి వారిలో అవగాహన కలిగించండి.

వచ్చే సమావేశానికల్లా ఈ నూతన విద్యా విధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలు, ఏర్పాటు చేయాల్సిన మౌలిక సదుపాయాలు, అయ్యే ఖర్చుపై కార్యాచరణ ప్రణాళిక తయారుచేయాలి.

(మిగతా 2లో..)

# శాసన మండలిలో మారనున్న సమీకరణాలు

### మండలిలో రేపటి నుంచి ఆధిక్యంలోకి వైఎస్సార్‌సీపీ




అమరావతి,జూన్ 17, ప్రజాపాలన ప్రతినిధి: రేపు ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో సమీకరణాలు మారనున్నాయి. మండలిలో రేపటి నుంచి ఆధిక్యంలోకి వైఎస్సార్‌సీపీ రానుంది. రేపు మండలి నుంచి ఏడుగురు టీడీపీ సభ్యులు రిటైర్ కానున్నారు. మండలిలో 22 నుంచి 15కు టీడీపీ బలం పడిపోనుంది. గవర్నర్ కోటాలో తాజాగా నలుగురు వైఎస్సార్‌సీపీ సభ్యులు నామినేట్ అయిన సంగతి తెలిసిందే. మండలిలో 17 నుంచి 20కు వైఎస్సార్‌సీపీ బలం పెరగనుంది. రేపు వైఎస్సార్‌సీపీ సభ్యుడు ఉమ్మారెడ్డి రిటైర్ కానున్నారు.గవర్నర్ కోటా కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నలుగురు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లకు గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఆమోదం తెలిపిన సంగతి విదితమే. దీంతో కొత్తగా లేళ్ల అప్పిరెడ్డి (గుంటూరు), ఆర్వీ రమేష్‌కుమార్ (వైఎస్సార్ కడప), మోషేన్‌రాజు (పశ్చిమ గోదావరి), తోట త్రిమూర్తులు (తూర్పు గోదావరి) ఎమ్మెల్సీలుగా మండలిలో అడుగుపెట్టనున్నారు. మండలిలో ఖాళీ అయిన స్థానాలకు వివిధ రంగాల్లో అనుభవం ప్రాతిపదికగా ప్రభుత్వం నలుగురు పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసిన సంగతి తెలిసిందే.

# రైతుల సమస్యలపై చంద్రబాబు లేఖ విడ్డూరం

### వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



అమరావతి,జూన్ 17, ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత చంద్రబాబు అసత్య ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో (మిగతా 2లో..)


# విశాఖ కేంద్రంగా ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ఏర్పాటు ఖాయం

### ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌కు తగ్గట్టు విశాఖ కేంద్రంగా అభివృద్ధి పనులు:ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం,జూన్ 17, ప్రజాపాలన ప్రతినిధి: విశాఖ కేంద్రంగా ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ఏర్పాటు ఖాయమని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌కు తగ్గట్టు విశాఖ కేంద్రంగా అభివృద్ధి పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. భూమి విలువ ఆధారంగా ఇంటిపన్ను పెంచడం జరుగుతుందని పేర్కొన్నారు. మురికివాడల రహిత నగరంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన అమలు చేస్తామని చెప్పారు. విశాఖలో భూములు తాకట్టు పెడుతున్నారని దుష్ప్రచారం జరుగుతుందని ఆయన మండిపడ్డారు.ఇది ఈ ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన పద్ధతి కాదని.. కేంద్రం నుంచి నిధులు తీసుకొనేటప్పుడు ఆస్తులు గ్యారెంటీ చూపించడం సర్వసాధారణమని విజయసాయిరెడ్డి వివరించారు. జెఎన్ఎన్‌యుఆర్ఎం ఇళ్ల మరమ్మతులకు ఒక్కో ఇంటికి పదివేల రూపాయలు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. నగరంలోని మొత్తం ఎనిమిది కన్వెన్షన్ సెంటర్లు నిర్మిస్తామని వెల్లడించారు. ఒక్కో జోన్‌లో ఐదు కోట్లు చొప్పున వ్యయం అంచనాలతో కన్వెన్షన్ సెంటర్లు నిర్మిస్తామన్నారు. విశాఖలో తాగునీటి సమస్య లేకుండా రూ.500 కోట్లతో అభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తున్నామని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

# వాహనదారులకు గుడ్‌న్యూస్!



న్యూఢిల్లీ,జూన్ 17, ప్రజాపాలన ప్రతినిధి: వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం తాజాగా శుభవార్త చెప్పింది. డ్రైవింగ్ లైసెన్స్(డీఎల్), రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్(ఆర్‌సీ) వంటి డాక్యుమెంట్ల వ్యాలిడిటీని 2021 సెప్టెంబర్ 30 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రోడ్డు , రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. కరోనా వైరస్ ప్రతికూల పరిస్థితుల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. గత ఏడాది ఫిబ్రవరి 1 నాటికి ముగిసిన అన్ని వాహన పత్రాల గడువును కేంద్ర ప్రభుత్వం గతంలో 2021 జూన్ 30 వరకు పొడిగించింది. మళ్లీ ఇప్పుడు ఆ గడువును సెప్టెంబర్ 30, 2021 వరకు పొడిగించింది. వాహనానికి చెందిన ఫిట్‌నెస్, పర్మిట్లు, లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇతరత్రా డాక్యుమెంట్లు అన్నీ సెప్టెంబర్ 30 వరకు చెల్లుబాటు అవుతాయి. ఈ క్లిష్ట సమయంలో పౌరులు, రవాణాదారులు ఇబ్బందులు ఎదుర్కొనకుండా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు సహకరించాలని కేంద్ర మంత్రిత్వ శాఖ కోరింది.

# అది బీజేపీ జిమ్మిక్కు అంతే... :సీఎం మమత



కోల్‌కతా,జూన్ 17, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో రాజకీయ హింస జరుగుతోందని వస్తున్న విమర్శలను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కొట్టిపారేశారు. రాష్ట్రంలో రాజకీయ హింస లేదని తేల్చి చెప్పారు. తాము హింసను ఖండిస్తామని తెలిపారు. రాజకీయ హింస అంటూ బీజేపీ జిమ్ముక్కులు చేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు.కోవిడ్ మృతదేహాలను నదిలో విసిరేసిన యూపీకి వెళితే మరింత బాగుంటుందని చురకలంటించారు. దురదృష్టవశాత్తు ట్విట్టర్‌ను కేంద్రం నియంత్రించలేకపోతోందని, అందుకే దానిని బుల్డోజ్ చేయాలని చూస్తోందని ఆరోపించారు. అలాగే, తనను కూడా కేంద్రం నియంత్రించలేదని, అందుకే తన ప్రభుత్వాన్ని బుల్డోజ్ చేయడానికి అనేక ఆరోపణలు గుప్పిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. అలాంటి ఆరోపణలను బీజేపీ వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు. "ట్విట్టర్ విషయంలో కేంద్రం ఆలోచనా (మిగతా 3లో..)


Ph : 040-23233989
SNEHA MACS Ltd.
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
E-mail : info.hyd@snehamacsltd.com
Visit us : www.snehamacsltd.com
బహుజన బ్యాంకు నిర్మాణం కోసం
రండి.. కదలి రండి...!
బహుజన ఆర్థికాభివృద్ధితోనే కులరహిత సమాజం ఏర్పడుతుంది. - డా॥ బి.ఆర్. అంబేడ్కర్
బ్యాంకులు, బహుజనులకు అప్పులు సరిగా ఇవ్వట్లేదు అనేది బహిరంగ రహస్యం, స్నేహా మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటిని గత 12 సం॥ల క్రితం స్థాపించి, 30 వేల కుటుంబాలకు ఆర్థిక పరమైన సేవలను అందిస్తూ.. డిపాజిట్ హోల్డర్లకు అధిక వడ్డీలను ఇస్తుంది.
బహుజనులకు విజ్ఞప్తి
మన బ్యాంకుల్ని మనం నిర్మించుకున్నపుడే బహుజనుల ఆర్థిక అభివృద్ధ జరుగుతుంది. బహుజన బ్యాంక్ నిర్మాణ క్రమంలో మీరు స్నేహ మాక్స్‌లో సభ్యులుగా చేరి, మీకు తోచిన విధంగా డిపాజిట్ చేసి అధిక వడ్డీని పొందుతూ మీ తోటి పేద బహుజనులకు సహరించండి.
స్నేహ పెన్షన్ స్కీమ్‌లో చేరండి
సంవత్సరానికి 11% వడ్డీ చొప్పున
ఒక లక్ష డిపాజిట్ పై రూ. 11,000/- పొందండి.
నెలవారి వడ్డీ కూడా పొందే సౌకర్యం.
మీ డిపాజిట్ 7 సం.లో రెట్టింపు
బహుజన బ్యాంకు నిర్మాణంలో భాగస్వామ్యంకై
రండి... కదలిరండి...!
జై ఫూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్
Sn. డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS - vrs
ఫౌండర్ & ఛైర్మన్
సంప్రదించండి
హైదరాబాద్ 7660027682 7842106355 | పొన్నూరు 998991763 | విజయవాడ 9000621111 | తిరుపతి 94400 77239 | విశాఖపట్నం 0891-2791205 7660027696

# జిందాల్ పట్టణ వ్యర్థ నిర్వహణ కేంద్రం త్వరలో ప్రారంభం





గుంటూరు,జూన్ 17, ప్రజాపాలన ప్రతినిధి: జిందాల్ పట్టణ వ్యర్థ నిర్వహణ కేంద్రాన్ని" సందర్శించి, సమావేశం నిర్వహించిన మంత్రి బొత్స సత్యనారాయణ ,ప్రిన్సిపాల్ సెక్రెటరీ శ్రీలక్ష్మి , %జణహీూ% కమీషనర్ ఎం.ఎం.నాయక్ ,ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు.పట్టణ ప్రాంతానికి చెందిన వ్యర్థ పదార్థాలు ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ ,వ్యర్థాలను ఒక క్రమ పద్ధతిలో నిర్వహి0చటం ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం.2016 లో కార్యాచరణ ప్రారంభించి నేటికి పూర్తి అయింది.నాడు 18 నెలలో ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని చెప్పిన నాటి ప్రభుత్వం మాట తప్పింది. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్ట్ పై దృష్టి పెట్టి పూర్తి చేసాం. నెల రోజుల్లో ప్రారంభిస్తాం మని మంత్రి, బొత్స సత్యనారాయణ అన్నారు.ప్రతిరోజు 9 మునిసిపాలిటీ ల నుండి 1200 టన్నుల వ్యర్థాలను ఈ ప్రాజెక్ట్ ద్వారా నిర్వహించి విద్యుత్ ఉత్పత్తి చేస్తారని,నరసరావుపేట పట్టణం నుండి రోజుకు 65 టన్నుల వ్యర్థాలను తరలిస్తారు. తరలింపునకు కంపాక్టర్ వాహనాలు కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు. నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నరసరావుపేట పట్టణ పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక వాహనాలు, నిధులు కొరకు మంత్రి తో చ ర్చి ం చి న ట ్ల తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ లక్ష్మీ , కమిషనర్ ఎం.ఎం.నాయక్ ,జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ,జాయింట్ కలెక్టర్ ప్రశాంతి , గుంటూరు కార్పొరేషన్ కమిషనర్ అనురాధ , గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ , సత్తెనపల్లి ఎమ్మెల్యే అంబటి రాంబాబు , పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి యేసురత్నం ,గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు , నరసరావుపేట పట్టణ పబ్లిక్ హెల్త్ ఈ ఈ శ్రీనివాస రెడ్డి ,మునిసిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంచులవారిపాలెం గ్రామంలో పంచాయతీ సర్వసభ్య సాధారణ సమావేశం



రాజపాలెం, జూన్ 17, ప్రజాపాలన ప్రతినిధి: సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న సర్పంచ్ అంచుల రామాంజనేయులు గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి విషయములో వార్డు మెంబర్స్ అందరూ భాగస్వాములు కావాలని తద్వారా జగన్ అన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు అన్నింటినీ ప్రజల్లోకి తీసుకు వెళ్లి ఆయా పథకాలు లబ్ధిదారులు అందరికీ చేరువయ్యేలా చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లేలా మన అందరం కృషి చేయాలని ఈ సందర్భంగా కొనియాడారు. తదనంతరం గ్రామంలో ఉన్నటువంటి గ్రీన్ అంబాసిడర్ లు అందరికీ మరియు వార్డు నెంబర్స్ అందరికీ కూడా మాస్కులు ,శానిటైజర్ పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ గారు, ఎం పి టి సి అభ్యర్థి హరి సూరమ్మ నాగేశ్వరరావు గారు , వేపురీ స్వామీశంకరరావు గారు మరియు వార్డు మెంబర్స్ అందరూ పాల్గొన్నారు.

## కలికాలంలో గొప్ప మనస్సు



నందిగామ, జూన్ 17, ప్రజాపాలన ప్రతినిధి: ప్రస్తుత రోజులలో పనిచేయకుండానే డబ్బులు ఎలావస్తాయని ఆలోచేస్తున్న రోజులు మనం ప్రస్తుత రోజులలో చూడవచ్చు అలాంటితరుణంలో సుమారు 35000వేల రూపాయిలు విషయంలో గొప్పమనస్సు చాటుకున్న వ్యక్తి మనం చూడవచ్చు.పట్టణంలో లక్ష్మీప్రసన్న సెంటర్ లో ఉన్న కాకతీయ రెస్టారెంట్ వద్ద గింజుపల్లి పుల్లారావు అను అతనికి రూ.35,680 రూపాయలు దొరకగా సదరు వ్యక్తి పోలీస్ స్టేషన్ కి వచ్చి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కనకారావు వారికీ అందజేయడం జరిగిన ది. ఆ తదుపరి కనకారావు మీడియా గ్రూప్ లో పోగొట్టు కున్న వ్యక్తి కొరకు విచారించగా గవరరాజు నవీన్ అను వ్యక్తి సంబంధిత పత్రాలతో పోలీస్ స్టేషన్ కి వచ్చి తెలుపగా సదరు డబ్బులను ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారి సమక్షంలో అందజేయడం జరిగినది.దొరికిన డబ్బులను పోలీస్ స్టేషన్ కి అందజేసిన గింజుపల్లి పుల్లారావుని సి.ఐ అభినందించారు.ఈకార్యక్రమంలో ఎస్సై జి.రామకృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్



సత్తెనపల్లి, జూన్ 17, ప్రజాపాలన ప్రతినిధి: ఈ సందర్భంగా 22 వ వార్డ్ కౌన్సిలర్ శెట్టి. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ... మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిన్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. బడికి పిల్లలను పంపే తల్లిదండ్రులను ప్రోత్సహించడానికి అమ్మ ఒడి , గోరుముద్ద , విద్యా దీవెన , విద్యా వసతి వంటి పథకాలను అందిస్తున్నారన్నారు. 23 వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల రమేష్ బాబు మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం మరియు "నాడు - నేడు" పథకాన్ని ప్రవేశపెట్టి ప్రైవేటు స్కూళ్లతో పోటీ పడే విధంగా ప్రభుత్వ స్కూళ్లు తయారుచేస్తారనటం లో ఎటువంటి సందేహం లేదన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న 22 వ వార్డ్ యువత నాయకుడు తాళ్ళ .కల్యాణ్, మహిళ పోలీస్ తిరుమల లక్ష్మీ అంగన్వాడీ టీచర్ కుమారి , అంజనీ దేవి , మాణిక్యమా ,గర్భిణులు,బాలింతలు పాల్గొన్నారు

## ఏపీలో కరెంట్ బిల్ కొత్త టారిఫ్

ఒంగోలు,జూన్17(ప్రజాపాలన ప్రతినిధి):రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం విద్యుత్ వినియోగంపై కరెంట్ బిల్ కొత్త టారిఫ్ ను విడుదల చేసింది. ఏ, బి, సి, కేటగిరీల కింద ఈ టారిఫ్ రేట్లను విభజించింది. ఎ.కేటగిరి కింద,నెలకు 75 యూనిట్ల లోపు కరెంట్ వాడుకున్న వినియోగదారులు ఎ-కేటగిరి కిందకు వస్తారు. కేటగిరి ఎ-కింద స్లాబ్ రేటు ఈ విధంగా ఉన్నాయి. 0-50యూనిట్లకు 1.45,51-75యూనిట్లకు 2.60,బి-కేటగిరి కింద నెలకు 75యూనిట్స్ దాటి 225యూనిట్లు వరకు వాడుకున్న వారు కేటగిరి బి లోకి వస్తారు. 0-50యూనిట్లకు 2.60,51-100యూనిట్లకు 2.60,101-200యూనిట్లకు 3.60,201-225యూనిట్లకు 6.90 చెల్లించాలి.కేటగిరి -సి కింద నెలకు 225 యూనిట్స్ పైన వాడుకున్న వారు 0-50,యూనిట్స్ కు 2.65,51-100 యూనిట్స్ కు 3.35,101-200యూనిట్స్ కు 5.40,201-300యూనిట్స్ కు 7.10,301-400యూనిట్స్ కు 7.95,401-500యూనిట్స్ కు 8.50,500పైన 9.90రూపాయలు చెల్లించాలి.

## కోవిడ్‌తో మరణించిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇన్సూరెన్స్ అందజేయాలి

### ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు





నరసరావుపేట, జూన్ 17, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ తో మరణించిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం సిపిఐ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కోవిడ్ వచ్చి మరణించిన వారికి ఐదు లక్షలు ఇన్సూరెన్స్ కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు ప్రకటించాలి ఉచితంగా వ్యాక్సిన్ వేయాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలం చెందిందని విమర్శించారు. ఇప్పుడైనా కళ్ళు తెరిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 3 దశ కోవిడ్ ఎదుర్కోవటానికి జాగ్రత్తలు తీసుకోవాలి , అందుబాటులో ఆక్సిజన్ను ఉంచుకోవాలని, పడకలు ఏర్పాటు చేయాలని 5 సంవత్సరం లోపు పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయాలని కోరేరు. అదేవిధంగా ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ వేయాలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య ,ఏఐటియుసి కార్యదర్శి వెంకట్, సంపత్ మేకల తదితరులు పాల్గొన్నారు.


## పేదలకు జగనన్న వరం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం

### గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు



గిద్దలూరు,జూన్17(ప్రజాపాలన ప్రతినిధి): పేద ప్రజలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన పట్టాల పంపిణీ కార్యక్రమం ప్రజలకు వరమని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు చెప్పారు. పాదయాత్రలో నివేశన స్థలాలు లేక ఇబ్బంది పడుతున్న వారి బాధలు స్వయంగా చూసిన జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత 28లక్షల మంది పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయడం దేశ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి చేయగలిగారన్నారు. ఆయన పేదలకు చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రపంచ చరిత్రలో లిఖించదగినవన్నారు. కార్యక్రమంలో పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

### కంభంలో 2.96లక్షల విలువైన గుట్కాలు పట్టుకున్న ఎస్ఐ నాగమల్లేశ్వరరావు



కంభం,జూన్17(ప్రజాపాలన ప్రతినిధి):ప్రకాశం జిల్లా కంభం,జంగంగుంట్లలో 2.96లక్షల రూపాయల విలువ చేసే గుట్కా ప్యాకెట్లను ఎస్ఐ గురువారం పట్టుకున్నారు. నిషేధిత గుట్కాలను అమ్ముతున్న ఇద్దరిని అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుండి 2,96,750రూపాయలు విలువైన నిషేదిత గుట్కాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వద్ద కొన్ని మద్యం సీసాలు కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐనాగమల్లేశ్వరరావు తెలిపారు.

## చీరాలలో డాక్టర్ అమృతపాణి జన్మదిన వేడుకలు



చీరాల, జూన్ 17(ప్రజాపాలన ప్రతినిధి):బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అమృతపాణి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిపారు. విద్య వైద్యం లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహింస్తున్న శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గజమాలతో సత్కారించి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి, చీరాల అమ్మ కంటి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ వరికూటి అమృతపాణికి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్‌లు, బొకేలతో, గజమాలతో అభినందించారు. ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. అమృతపాణి యువసేన ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూఅధికారం చేతిలో ఉన్న లేకపోయినా బీసీ, ఎస్సీ , బలహీనవర్గాలకు నేనున్నాను అంటూ ఏ సమస్య వచ్చినా ముందుండే వ్యక్తి డా.అమృతపాణి అన్నారు. ఒక వైద్య రంగం లోనే కాకుండా ప్రజాసమస్యల పరిష్కారంలోను, విద్య, వైద్యం నిరుపేదలకు అందాలని అనేక సేవా కార్యక్రమాలు చేసిన మహోన్నత మైన వ్యక్తి డా.అమృతపాణి అని తెలిపారు.సీనియర్ వైసిపి నాయకులు, బీసీ కమిషన్ సభ్యులు అవ్వారు ముసలయ్య,మాజీ ఎంపిపి గవిని శ్రీనివాసరావు, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి తాడివలస దేవరాజు, కుమార్, సురేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో బలహీనవర్గాల సమాఖ్య అధ్యక్షులు గోసాల ఆశీర్వాదం, చిరంజీవి, బీసీ సంక్షేమ సంఘం చీరాల నియోజకవర్గ అధ్యక్షులు గుంటి శ్రీనివాసరావు, అమృతపాణి యువసేన నాయకులు పేర్లి నాని, గోసాల అశోక్ ఉన్నారు.

## రైతుల సమస్యలపై చంద్రబాబు లేఖ విడ్డూరం

(మొదటిపేజీ తరువాయి)

మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రైతుల పట్ల ప్రతిపక్షం కపటప్రేమ కనబరుస్తోందని దుయ్యబట్టారు. రైతుల సమస్యలపై చంద్రబాబు లేఖ రాయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. టీడీపీ హయాంలోని బకాయిలను తమ ప్రభుత్వం తీర్చిందని గుర్తు చేశారు.టీడీపీ హయాంలోని చీకటి రోజులు ఇంకా ప్రజలు మరిచిపోలేదన్నారు. ప్రజా జీవనాన్ని ఒక గాడిమీదకు తీసుకొచ్చిన ప్రభుత్వం మాదని తెలిపారు. కౌలు రైతులకు టీడీపీ హయాంలో చేసిందేమీ లేదని.. చంద్రబాబు లేఖలో రాసిన అంశాలన్నీ అబద్ధాలు, అవాస్తవాలు అని ఆయన కొట్టిపారేశారు. "సీఎం వైఎస్ జగన్ పాలన రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపింది. విత్తనం దగ్గర నుంచి విక్రయం వరకు రైతుకు లాభసాటిగా ఉండాలి. రైతులు తమ సొంత కాళ్లపై నిలబడాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమని" సజ్జల అన్నారు. ఆదాయపు పన్ను విషయంలో కూడా దుష్ప్రచారం చేస్తున్నారని.. కేంద్రం, 15వ ఆర్థిక సంఘం సూచనలనే అమలు చేస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి వివరించారు.

## నూతన విద్యా విధానంతో ఎనలేని మేలు:జగన్

(మొదటిపేజీ తరువాయి)

రెండేళ్లలో ఈకార్యక్రమాలన్నీ పూర్తికావాలి

**ంగన్వాడీల్లో నాడు-నేడు**

అంగన్వాడీలు కూడా నాడు-నేడులో భాగం. దీనికి కూడా ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించండి

2 సంవత్సరాలలోపు అనుకున్న కాన్సెప్ట్ పూర్తి కావాలి

వ్యవసాయం, ఆరోగ్యం, విద్యా రంగాల్లో సమూల మార్పు తీసుకొస్తున్నాం

ఐదేళ్లలో వెనక్కి తిరిగి చూసుకుంటే ఈ మూడు రంగాల్లో మనం చేసిన ప్రగతి కనిపించాలి

సాచ్యురేషన్ పద్ధతిలో అంగన్వాడీలు

55 వేల అంగన్వాడీల్లో మనం ఎక్కడా తగ్గించడం లేదు

ఫౌండేషన్ స్కూల్ కాన్సెప్ట్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది

అందరూ ఇదే ఫాలో అవ్వాలి

5వ తరగతి వరకు 18 సబ్జెక్టులు ఒక ఎస్‌జీటీ టీచర్ డీల్ చేయలేడు

ప్రతి సబ్జెక్టుకు ఒక టీచర్ అవసరం

ఆట స్థలంలేని స్కూళ్లకు నాడు- నేడు కింద భూమిని కొనుగోలు చేయాలని సీఎం ఆదేశం.

వచ్చే ఏడాది ప్రస్తుతం విద్యాకానుకలో ఇస్తున్న దానికంటే అదనంగా స్పోర్ట్స్ డ్రస్, షూలు ఇచ్చే అంశాన్ని పరిశీలించండి. దీనికోసం ప్రణాళిక వేసుకోవాలి.

అలాగే పాఠశాలల్లో ప్రయోగశాలలు, లైబ్రరీలు బలోపేతం చేసుకోవాలన్న సీఎం.

పాఠశాల లైబ్రరీల్లో మంచి ఇంటర్నెట్ సదుపాయం అందించాలన్న సీఎం.

జులై 1 నుంచి రెండో విడత నాడు- నేడు ప్రారంభం

స్కూళ్లలో నాడు - నేడుపై తెలంగాణ అధికారులు సంప్రదించారన్న విద్యాశాఖ అధికారులు.

తెలుగువారు ఎక్కడున్నా వారికి మంచి జరగాలన్న సీఎం.

విద్యాకానుకలో భాగంగా ఇవ్వనున్న డిక్షనరీని చూపించిన అధికారులు

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి తానేటి వనిత, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, మహిళా, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఏ ఆర్ అనురాధ, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కృతికా శుక్లా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వాడ్రేవు చినవీరభద్రుడు, సర్వశిక్షా అభయాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ వెట్రిసెల్వి, ఆర్థికశాఖ కార్యదర్శి గుల్జార్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## చేయూత పథకం అర్హులైన అభ్యర్థుల అర్జీలను తిర స్కరిస్తున్నగ్రామ వాలంటీర్

చందర్లపాడు గ్రామీణంజూన్17ప్రజాపాలన:మండల పరిధిలో కాసరబాద గ్రామంలో సంక్షేమ పథకాలకు అర్హత ఉన్న వారి అర్జీలను స్వీకరించని వాలంటీర్ గో కుల లక్ష్మీ నరసయ్య.సేకరించిన సమాచారం మేరకు వివరాలుమేరకు కాసరబాద గ్రామం లో నివసించే గో కర్లకృష్ణ కుమారి అనే అతను జగనన్న పెట్టిన సంక్షేమ పథకం మహిళా చేయూత పథకానికి అర్హురాలు కానీ మా గ్రామ వాలంటరీ అయినా గోకులలక్ష్మీనరసయ్య అర్జీ పెట్టుకున్న గానీ అర్జీ నేను నేను స్వీకరించను ఏం చేసుకుంటావో చేసుకో ఏ అధికారికి చెప్పుకుంటారో చెప్పుకోండి ఏం చేస్తారో చేసుకోండి అంటూ దురుసు గా వ్యవహరిస్తూ నేను మీ అర్జీ తీసుకోను అని తిరస్కరించాడని ఆమె పత్రికాముఖంగా వాపోయింది.దీనిపై ఉన్నత అధికారి అయినా ఎం డి ఓ వారికి అర్జీ పెట్టుకొని ఉన్నాము. ఎం డి ఓ. వారు చెప్పినా కూడా నేను మీ అర్జీని తీసుకోనని అంటున్నాడుఅర్జీ గ్రామ ప్రెసిడెంట్ అయిన నరాల అమ్మి రెడ్డి చెప్పినా కూడా నేను స్వీకరించను నీ అర్జీ తీసుకోను అని తిరస్కరిం చాడు కాబట్టి త న పై అధికారులు తక్షణమే స్పందిం చాలనివాలంటరీ లక్ష్మీ నరసయ్య పై చర్యలు తీసుకొని తమ కు తగు న్యాయం చేయలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

## డ్రగ్ కంట్రోల్ అథారిటీ జిల్లా అధికారిగా వి.ఎస్. జ్యోతి

ఒంగోలు,జూన్17(ప్రజాపాలన ప్రతినిధి): ప్రకాశం జిల్లాడ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారిగా వి.ఎస్.జ్యోతి గురువారం భాద్యతలు చేపట్టారు. .గతంలో పిడుగురాళ్ల లో డ్రగ్స్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన జ్యోతి రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతిపై జిల్లా ఎడి గా నియమించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డి. కృష్ణారెడ్డి, జ్యోతిని వారి కార్యాలయంలో కలిసి అభినందించారు.జిల్లా గౌరవాధ్యక్షులు కెవి చెంచెయ్య, జిల్లా అధ్యక్షులు యక్కలి బాలు,హోల్సేల్ అధ్యక్ష కార్యదర్శులు కె. రాము, హారికా రవి, రిటైల్ నాయకులు వెంకారెడ్డి, కొల్లా మధు, రంగనాయకులు చిన్నా, పూర్ణా కొండలు,చంద్రా,పిసి డి అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వి . వెంకట రావు, రమణ, చీరాల ప్రసాద్ లు హాజరై జ్యోతిని అభినందించారు.

# కరోనా కష్టకాలంలో వైద్య సేవలు అందించేందుకు, ఐటిసి సహకారం అభినందనీయం

- కరోనా ఫ్రంట్ వారియర్స్కు అందజేస్తున్న చేయూత నిజంగా ప్రశంసనీయం
- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూత, పలు సామాజిక సేవా కార్యక్రమాలు
- నిరంతరం దాతృత్వాన్ని చాటుకుంటున్న ఐటిసి యాజమాన్యం




చీరాల(ఒంగోలు) : ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సామాజిక సేవా కార్యక్రమాలకు, ప్రతి ఏటా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టే ఐ టి సి యాజమాన్యం కరోనా కష్టకాలంలో ప్రభుత్వ వైద్యశాలలకు, పారిశుద్ధ్య కార్మికులకు, కరోనా ఫ్రంట్ వారియర్స్కు అందజేస్తున్న చేయూత నిజంగా ప్రశంసనీయం. ఐటిసి చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, వైద్యులు, వైద్యసిబ్బందికి, కోవిడ్ బాధితులకు అవసరమైన వైద్య పరికరాలను, సామాగ్రిని అందజేసి, కంపెనీ యాజమాన్యం తమ దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. కరోనా కష్టకాలంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఐ.టి.సి. అందిస్తున్న సహకారం అభినందనీయమని చీరాల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శేషు కుమార్ అన్నారు. చీరాల ఐ.టి.సి ఆధ్వర్యంలో, గురువారం సుమారు రు.8 లక్షల విలువైన వైద్య పరికరాలు, శానిటైజర్, మాస్కులు, బి.పి.కిట్లు తదితర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శేషుకుమార్ మాట్లాడుతూ, కరోనా సమయంలో వైద్యులు, వైద్య సిబ్బంది, రోగులకోసం వీటిని అందజేయడం అభినందనీయమన్నారు. ఈ సామాగ్రి రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించేందుకు దోహదపడతాయి అన్నారు. ఈ సందర్భంగా ఐటీసీ ప్రతినిధులను, సూపర్నెంట్ తో పాటు వైద్యులు సిబ్బంది అభినందించి, తమ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐటీసీ ఫ్యాక్టరీ మేనేజర్ శ్యామ్సుందర్, పర్సనల్మేనేజర్ పవన్ కుమార్, ఐటీసీ మెడికల్ఆఫీసర్ డాక్టర్ జి.వి.పున్నారావు, చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శేషు కుమార్, వైద్యులు డాక్టర్ నారాయణరెడ్డి, శారదా బాయి, శాంతి వైష్ణవి తదితర వైద్యులు, వైద్య సిబ్బంది, ఐటీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి ఆధ్వర్యంలో రూ.1299లకే టోటల్ బాడీ చెకప్




చీరాల, జూన్ 17(ప్రజాపాలన ప్రతినిధి): పేద,మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా వైద్య పరీక్షల ధరలు తగ్గించినట్లు శ్రీకామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ తాడివలస దేవరాజ్ తెలిపారు. ఇందుకు సంబంధించి స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి ఆధ్వర్యంలో శుక్ర, శని, ఆదివారాల్లో రోటరీ క్లబ్ ఆవరణలో టోటల్ బాడీ చెక్ అప్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కరోనా ఆందోళకర పరిస్థితులు నెలకొన్న నేటి సమయంలో సాధారణ రోగాలకు సైతం పేదలకు వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తక్కువ ఖర్చుకే టోటల్ బాడీ చెక్ అప్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కిడ్నీ,లివర్,రక్త పరీక్షలు సుమారు రూ.3000లు విలువైన పరీక్షలను కేవలం రూ.1299లకే నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పరీక్షలను శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చింతల జైహరీష్, ఎముకుల విభాగం స్పెషలిస్ట్ డాక్టర్ ముఖేష్ రెడ్డి పర్యవేక్షిస్తారని ఆయన వెల్లడించారు. పేద, మధ్య తరగతి ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవరాజ్ చెప్పారు. సమావేశంలో రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి కార్యదర్శి నన్నపనేని రామకృష్ణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవన నిర్మాణాలను పరిశీలించిన ఎంపిడివో విజయశేఖర్



కందుకూరు16(ప్రజాపాలన ప్రతినిధి):భవన నిర్మాణ పక్షోత్సవాలలో భాగంగా గురువారం మాచవరం,మోపాడు గ్రామ పంచాయతీలలోని గ్రామ సచివాలయములు, వైఎస్.ఆర్. రైతు భరోసా కేంద్రములు, వై.ఎస్.ఆర్. హెల్త్ క్లీనిక్ లు, మరియు బల్క్ మిల్క్ యూనిట్ భవనముల నిర్మాణములను ఎం.పి.డి.ఒ. పి.విజయ శేఖర్ ఆధ్వర్యములో మండల టీం సందర్శించారు . భవన నిర్మాణ పురోగతిని గ్రామ కమిటీ మరియు కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రారంభం కానీ భవనాలను వెంటనే ప్రారంభం చేయాలని, అసంపూర్తిగా ఉన్నటువంటి భవనాలను త్వరిత గతిన ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు మరియు సిబ్బందికి తెలియజేసారు. ఈ కార్యక్రమములో విస్తరణాధికారి కె. రఘు బాబు, ఏ.ఈ. పి.ఆర్. తిరపతి రెడ్డి , ఏ.పి.ఒ. సుజాత మరియు పంచాయతి కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వంటి నాయకుడు ఉండటం అదృష్టం- వాసిమళ్ల సోదరులు

- ప్రజా సంక్షేమం జగన్ ప్రభుత్వంతోనే సాధ్యం
- ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేవునిలా కొలువై ఉన్నారు





చీరాల(ఒంగోలు) : ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలకు మించి, అనేక సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి, ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేవునిలా కొలువై ఉన్నారని వాసిమళ్ళ వాసు, వాసిమళ్ల శ్రీను(వాసిమళ్ల సోదరులు)అన్నారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సజ్జల రామకృష్ణా రెడ్డి, టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డిని, ఎమ్మెల్సీ అప్పి రెడ్డి లను మర్యాదపూర్వకంగా వాసిమళ్ళ వాసు, వాసిమళ్ల శ్రీను(వాసిమళ్ల సోదరులు) కలిశారు. పార్టీలకతీతంగా ప్రజలందరూ కూడా హర్షం వ్యక్తంచేస్తున్నారని చెప్పేందుకు గర్విస్తున్నామన్నారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వంటి నాయకుడు ఉండటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే సాధ్యపడిందని, వాసిమళ్ల సోదరులు జగన్ పరిపాలన పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి, చీరాల నియోజకవర్గ సమస్యలపై, పార్టీని బలోపేతం చేసేందుకు తాము చేపడుతున్న కార్యక్రమాలు, తదితర అంశాలను నేతలకు వివరించారు. ప్రభుత్వ ప్రధాన సలహా దారులు సజ్జల రామకృష్ణా రెడ్డి, టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డిని, ఎమ్మెల్సీ అప్పి రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి కి, వాసిమళ్ళ సోదరులు శుభాకాంక్షలు తెలియజేసారు.

# కోవిడ్ నియంత్రణలో సిబ్బంది పనితీరుభేష్: జాయింట్ కలెక్టర్ శివశంకర్



చిల్లకల్లుజూన్17ప్రజాపాలన: నియోజకవర్గంలో కోవి డ్ నియంత్రణలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పని తీరు భేష్ అని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ శివ శం కర్ అన్నారు. గురువారం జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ సంకల్పం మరియు కోవిడ్ నియంత్రణ పై మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో కరోనా వైరస్ నివారణ చర్యలలో భాగంగా బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 100 పడకలతో కూడిన కోవిడ్ ఐ సోలేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఐసోలేషన్ సెంటర్ లో కోవిడ్ రోగులకు వై ద్య సేవలతోపాటు రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. కోవిడ్ నుండి భాదితులు రికవరీ అయ్యి ఆనందంగా ఇళ్లకు వెళ్తు న్నారని తెలిపారు. కోవిడ్ బాధితులకు 24 గంటల పాటు వైద్యులు, స్టాఫ్ నర్సులు వైద్యసేవలను అంది స్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలను పూర్తి పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు జగనన్న స్వచ్ఛ సంకల్పం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జూలై నెలలో స్వచ్ఛ సంకల్పం అనే కా ర్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ అధికారులు,నాయకులు,ఆశావర్క ర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు

# 15 కోట్ల రూపాయలతో రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

నరసరావుపేట,జూన్ 17, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ పరిధిలో 15 కోట్ల వ్యయంతో రోడ్లను గురువారం ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు.. పట్టణ పరిధిలోని లింగంగుంట్ల బైపాస్ రోడ్,వయా పాలపాడు రోడ్ అయ్యప్పస్వామి దేవాలయం మీదుగా,రావిపాడు రోడ్ చెక్ పోస్ట్,మీదుగా,ఇస్సాపాలెం వరకు ఉన్న బైపాస్ రోడ్, కాకాని గ్రామం నుండి పమిడిమర్రు గ్రామం వరకు బీటీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , నాయకులు, అధికారులు పాల్గొన్నారు.







## అది బీజేపీ జిమ్మిక్కు అంతే... :సీఎం మమత

(మొదటి పేజీ తరువాయి)

విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. కేంద్రం ట్విట్టర్ను అదుపు చేయాలని చూస్తోంది. కానీ అది కుదరడం లేదు. అందుకే బుల్డోజ్ చేయాలని చూస్తున్నారు. వారి మాట వినని ప్రతి ఒక్కరి విషయంలోనూ కేంద్రం విధానం ఇదే" అని మమత ఎద్దేవా చేశారు.

## రాందేవ్ బాబాపై రాయ్పూర్లో ఎఫ్ఐఆర్ నమోదు

రాయ్పూర్: అల్లోపతి వైద్యంపై ఇటీవల తీవ్ర విమర్శలు చేసి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆగ్రహానికి గురైన యోగా గురు రాందేవ్ బాబా.. ఆ తర్వాత అల్లోపతిపై ప్రశంసలు కురిపించినప్పటికీ చిక్కులు మాత్రం వీడేలా కనిపించడం లేదు. కొవిడ్ చికిత్సలో ఉపయోగించే మందులపై రాందేవ్ బాబా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఫిర్యాదుపై చత్తీస్గఢ్లోని రాయ్పూర్లో ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఐఎంఏ చత్తీస్గఢ్ యూనిట్ ఫిర్యాదుపై రామకృష్ణ యాదవ్ అలియాస్ రాందేవ్పై కేసు నమోదైనట్టు రాయ్పూర్ సీనియర్ ఎస్పీ అజయ్ యాదవ్ తెలిపారు. రాందేవ్పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు చెప్పారు.



## ఎమ్మెల్సీ త్రిమూర్తులుకు ఆమంచి అభినందనలు

చీరాల(ఒంగోలు) : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా ఎన్నికైన తోట త్రిమూర్తులకు, చీరాల నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అభినందనలు తెలిపారు. గురువారం ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. త్రిమూర్తులకు ఆమంచి అత్యంత సన్నిహితుడు. వీరిద్దరూ గతంలో అసెంబ్లీలో కూడా సహచరులు. టిడిపిలో ఉన్న త్రిమూర్తులుని వైసిపికి తెచ్చింది కూడా ఆమంచి కృష్ణమోహనే. త్రిమూర్తులు వైసిపిలో చేరినప్పుడు పార్టీ అగ్రనేత విజయసాయిరెడ్డి దీనిని "ఆపరేషన్ ఆమంచి" గా అభివర్ణించారు. తన ఆత్మీయుడు త్రిమూర్తులు ఎమ్మెల్సీ అయినందుకు ఆమంచి కృష్ణమోహన్ హర్షం వ్యక్తం చేశారు. కృష్ణమోహన్ కి త్రిమూర్తులు కృతజ్ఞతలు తెలిపారు


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్ధే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**శుక్రవారం 18, జూన్ 2021**


# సంకెళ్లు బిగిసే పాడుకాలం లయిస్తుందా?

అల్పసంతోషులం అనుకుంటారేమో తెలియదు కానీ, చిక్కని చిమ్మచీకటి పలచబడి, కన్ను పొడుచుకుంటే ఓ వెలుగు చుక్క కనిపిస్తున్నది. ఎంతో ఆనందం అనిపిస్తున్నది. ఎడతెగదేమోననుకున్న ఎడారిలో కాలికింత చెమ్మ తగిలినట్టు ఊరటగా ఉన్నది. జనారణ్యరోదనలు [illegible], గుండెలార్చుకుపోతున్నప్పుడు, చెవిలో ఎవరో ఒక చిన్న ఓదార్పు పలికినట్టు ఆశ పుడుతున్నది. అయిపోతున్నదిలే, గ్రహణం వదలడం మొదలయిందిలే, ఊపిరాడని బిగతీత ముగిసి శ్వాస తెలుస్తుందిలే, ఇంకొంచెం తాళితే గండం గడచిపోతుందిలే, అన్న నమ్మకం మొదలవుతున్నది. కుత్తుక మీద ఉక్కుపాదం ఎంతగా బిగిస్తే, ఈ మాత్రం సడలింపు స్వర్గం లాగా ఉన్నది!ఢిల్లీ హైకోర్టు మంగళవారం నాడు ఉద్యమ ఖైదీలు ముగ్గురికి బెయిల్ ఇచ్చిందేమో కానీ, తనకు తెలియకుండానే భారత ప్రజాస్వామ్యానికి కొత్త ఊపిరులు పోసింది. ప్రజా ఉద్యమాలకు ఉగ్రవాదానికీ తేడా తెలియదా అని ప్రభుత్వాన్ని చీవాట్లు పెట్టింది. ప్రభుత్వ విధానం మీద నలుగురిని కలుపుకుని ప్రదర్శన చేస్తే, నినాదాలు చేస్తే, నిరసన తెలిపితే, ఊపా చట్టం కింద బంధిస్తారా అని నిలదీసింది. ఏమిటీ దుర్వినియోగం అని ఆశ్చర్యపోయింది. ఈ మూడు బెయిల్ తీర్పులు సాధారణమైనవి కావు, అక్షరమక్షరం అన్వయిస్తే అనేకానేక సంకెళ్లను ఛేదించగలిగినవి. ఇంతకాలం ఢిల్లీ హైకోర్టుకు తెలియకపోవడమే ఆశ్చర్యం. రాజద్రోహం కేసులు ఇట్లా ఎడాపెడా మోపుతారా అని సుప్రీంకోర్టు కూడా ఈ మధ్య ఇట్లాగే విస్తుపోయింది. దేశంలో క్షేత్రస్థాయిలో, దిగువ పరిపాలనలో, న్యాయపాలనలో ఏమి జరుగుతున్నదో తెలియకపోవడం ఎంత అన్యాయం? రాజకీయ అసమ్మతి, ఉద్యమాలను ప్రమాదకారులుగా చిత్రించి క్రూర చట్టాల కోరల్లోకి తోయడం కొత్తదేమీ కాదు. మీసాలూ నాసాలూ యాభై ఏళ్ల కిందటే జనాన్ని కాల్చుకుతిన్నాయి. ప్రజల నిరసన పెరిగి అవతారాలు చాలించినప్పటికీ, టాడాలూ పోటాలు అమాయకులను ఎంతగా వేధించాలో అంతగా వేధించగలిగాయి. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం 'ఊపా'కు ఊపిరి పోసింది కూడా మరో ప్రభుత్వమే. కానీ, గత ఏడు సంవత్సరాల కాలంలో, చట్టాలను బలాదూర్‌గా ఉపయోగించారు. చేవచచ్చిన ప్రతిపక్షాలను మినహాయించి, తక్కిన ప్రజాస్వామిక నిరసనలన్నిటినీ సృజనాత్మకంగా అణచివేయగలిగారు. విచారణ లేకుండా, వెసులుబాటు లేకుండా ఏళ్ల తరబడి బంధించిపెట్టే అధికారాన్ని ఝళిపించారు. ప్రాసిక్యూషన్ చెప్పినదానికి అనేక సందర్భాలలో దిగువకోర్టులు తలలూపాయి. ఉద్యమకారులలో ఉపద్రవాన్ని చూ శాయి. వయసు పైబడిన ఖైదీలు చిన్న చిన్న అవసరాలకు కూడా న్యాయస్థానాలను ఆశ్రయించవలసి వచ్చింది. జబ్బు చేసింది ఆస్పత్రిలో చేర్చమని మొర పెట్టుకోవలసి వచ్చింది. తల్లో తండ్రో చనిపోయారు బెయిల్ ఇవ్వండి అని ప్రాధేయపడినా నిరాకరణను ఎదుర్కొనవలసి వచ్చింది. నిండు వైకల్యం ముందు కూడా కనికరం లేని కాఠిన్యం వికటాట్టహాసం చేసింది. ప్రతి ప్రజా ఉద్యమమూ ఒక కుట్రే. ప్రతిచోటా, నిబద్ధులూ ప్రజాపక్షపాతులే దోషులు. బీమా కోరేగావ్ కూడా అంతే. దళితుల వేడుక అది. ఒక చారిత్రక న్యాయసందర్భాన్ని తలచుకునే పండుగ అది. దానిలో విధ్వంసాన్ని చొప్పించినవారు భద్రంగా ఉన్నారు, దానిలో విషపు చుక్క చిందించినవారు క్షేమంగా ఉన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజాపక్షపాతులు, నిస్వార్థ కార్యకర్తలు, మేధావులు కటకటాల వెనుకకు వెళ్లారు. పౌరసత్వ చట్టంపై నిరసనలూ అంతే. ప్రజాస్వామిక వాదులందరి గొంతు గుడారమై షాహిన్‌బాగ్ ఏర్పడింది. బీమా కోరేగావ్ లాగే అక్కడ కూడా కనిపించని కుట్ర ఒకటి కత్తి దూసింది. ఇంకేముంది, నిరసనకారుల కుట్ర రూపొందింది. జెఎన్‌యు, జామియా మిలియా విద్యార్థులను, ఢిల్లీ సమాజంలోని పౌర కార్యకర్తలను ఊపా వరించింది. గర్భవతులకు బెయిల్ రావడం కూడా కష్టమైంది. కొవిడ్ రోగులకు చికిత్స కూడా గగనమైంది. పద్నాలుగునెలల నుంచి ఎడతెగని కారాగారం. కోర్టు ముందుకు సంకెళ్లతో తీసుకువస్తామని, అనుమతించమని అభ్యర్థన ఒకటి.. న్యాయం తమ పక్షాన లేకున్నా న్యాయస్థానాన్ని మభ్యపెట్టగలిగితే ధైర్యం పెరుగుతూ పోతుంది కదా!అన్నన్ని బెయిల్ దరఖాస్తులను చూసి, నిరాకరించిన దిగువ కోర్టులు ఏ ప్రమాదాన్ని వారిలో చూశాయో కానీ, హైకోర్టు ఇప్పుడు, విద్యార్థి నాయకులేమిటి, ఈ చట్టం ఏమిటి అని విస్మయం ప్రకటిస్తున్నది. పౌరసత్వ చట్టం మీద నిరసన ఉద్యమాన్నే కాదు, ఢిల్లీలో నెలల తరబడి నిలకడగా ఉద్యమం నడుపుతున్న రైతాంగం మీద కూడా అదే కోవలో చర్యలు. మరి హక్కుల ఉద్యమకారులు ఇంతకాలం చెబుతున్నది నిజమైనట్టే కదా? ఉగ్రవాదమో తీవ్రవాదమో హింసావాదమో ఏదో ఒక పేరు చెప్పి నిరసనకారులను నిర్బంధించే ప్రభుత్వం, వాస్తవంగా వాటిని ప్రజాస్వామ్యవాదులను అణచివేయడానికే ఉపయోగిస్తుందన్న హెచ్చరిక రుజువైనట్టే కదా? నాలుగున్నర దశాబ్దాల కిందటి అత్యవసర పరిస్థితిలో ఇందిరాగాంధీ కుడి, ఎడమ రాజకీయాలలోని తన ప్రత్యర్థులందరినీ మూకుమ్మడిగా నిర్బంధించారు. రచయితలను, పాత్రికేయులను, సామాజిక కార్యకర్తలను అందరినీ వేధించారు. ఆ అనుశాసన పర్వం, ఆమె అధికారాన్నే కబళించింది. మరి మూడేళ్లకే తిరిగి అధికారంలోకి వచ్చిన ఇందిర, ఆ గుణపాఠాన్ని మరచిపోలేదు.. అందరినీ ఒకేసారి బంధించడం వల్ల ఈ పరిస్థితి కలిగింది, ఎంపిక చేసిన శత్రువునే కొట్టాలి అన్నది ఆమె నేర్చుకున్న కొత్త పాఠం. వెంటనే పంజాబ్‌లో అకాలీదళ్‌లో చిచ్చు మొదలయింది. కశ్మీర్‌లో ఫరూఖ్ అవుట్. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీయార్ ప్రభుత్వం రద్దు. ఆ తరువాత, పంజాబ్ తీవ్రవాదం పెరిగింది. కొంతకాలానికి, స్వయంకృతాలు కశ్మీర్ కల్లోలానికి కారణమయ్యాయి. కొన్నిటి పేరు చెప్పి, అన్ని గొంతులనూ అణచిపెట్టగల క్రూరచట్టాలు అవతరించాయి. దేశంలో ఎక్కడో ఒకచోట ఎప్పుడూ ఇనుపబూట్ల కవాతు సాగుతూనే ఉన్నది. ప్రజాస్వామిక ఆకాంక్షలన్నిటినీ తీవ్ర, ఉగ్రవాదాలుగా ఆరోపించడం ప్రభుత్వాలకు అలవాటు అయిపోయింది. కానీ, ఎంతటి బీభత్సంలోనూ న్యాయానికి ఎంతో కొంత ఆస్కారం ఉండేది. బహిరంగంగా ప్రజాస్వామిక కార్యక్రమాలలో పాల్గొనేవారిపై ఇంత బాహాటంగా విరుచుకుపడే ధోరణి లేకపోయేది. ఔరా! నిన్నటి చీకటి రోజులే మెరుగు అనుకునే రోజులు వచ్చాయి కదా? ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు, వ్యాఖ్యలు వాతావరణాన్ని ప్రజాస్వామికం చేసేందుకు పాదులు వేశాయన్న ఆనందాన్ని, కొంత జాగ్రత్తగానే అనుభవించాలి. ఎందుకంటే, ప్రజాస్వామ్యానికి, ఉగ్రవాదానికి సరిహద్దురేఖ గురించి న్యాయస్థానం ప్రస్తావించింది. దేశరక్షణకు ముప్పు వచ్చిన సందర్భాలనే తీవ్రమైనవిగా పరిగణించాలని సూచించింది. కానీ, సందర్భం, అవసరం ఏమైనా, ఊపా లాంటి చట్టాలు, వాటిలోని అప్రజాస్వామిక, అమానవీయ అంశాల కారణంగా నిరాకరించవలసినవి. మోపిన అభియోగం నిందితులు చేసి ఉంటారన్న ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నాయని న్యాయస్థానం సంతృప్తి చెందితే చాలు, ఏ భౌతిక సాక్ష్యమూ లేకుండానే, బెయిల్ నిరాకరించవచ్చునన్న నిబంధన కానీ, నిర్దోషిత్వాన్ని నిందితుడే నిరూపించుకోవాలన్న అంశం కానీ ఆ చట్టాన్ని సహజన్యాయానికి విరుద్ధంగా నిలబెట్టాయి. నిందితులపై అభియోగాలు న్యాయమైనవే అని కేంద్ర హోంశాఖ ఇచ్చిన తాఖీదు ప్రకారం దిగువన్యాయస్థానాలు సంతృప్తి చెందడాన్ని హైకోర్టు పరిగణనలోకి తీసుకున్నది. హోంశాఖ అంచనాలు న్యాయనిర్ధారణలో పరిశీలించదగినవి కావని కూడా చెప్పింది. హైకోర్టు ఇంత తీవ్రంగా అభిశంసించినా ఢిల్లీ పోలీసులు ఏమాత్రం బెరుకు లేకుండా సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకున్నారు. ఊపా పరిధిలోకి విద్యార్థి నాయకులు, యువకులు రారని చెప్పింది కానీ, రాజద్రోహం చట్టం విషయంలో సుప్రీంకోర్టు చేసినట్టు ఊపా ప్రాసంగికతను కానీ, యోగ్యతను కానీ ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించలేదు. ఆ మేరకు, నిరుత్సాహం కలుగుతుంది కానీ, ఏమో, కొంచెం కొంచెంగా గొంతు పెగుల్చుకుంటున్న సత్యమార్గం, మున్ముందు మహా ప్రకటన చేస్తుందేమో? అణగారిపోయో, అలసిపోయో, అసమర్థమైపోయో నిశ్శబ్దంగా ఉన్న గొంతులు ఇక శక్తులు కూడదీసుకుంటాయేమో?

# ఈ పునర్వ్యవస్థీకరణ పాఠశాలల మూసివేతకే!

రాష్ట్రపాఠశాల విద్యా శాఖ మే 31న ఒక సర్క్యులర్ జారీ చేసింది. 'జాతీయ విద్యావిధానం 2020' ప్రకారం పాఠశాల విద్యను పునర్వ్యవస్థీకరించడానికి సూచనలతో ఈ సర్క్యులర్ విడుదలైంది. 'జాతీయ విద్యావిధానం 2020' మీద బలమైన విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ విధానంలో విద్యావ్యాపారీకరణ, కాషాయీకరణ, అధికార కేంద్రీకరణ, ఉపాధ్యాయుల నియామకాలలోనూ పదోన్నతులలోనూ నియమబద్ధ విధానాలకు స్వస్తి పలకడం, సామాజిక న్యాయానికి నీళ్ళు వదలడం... మొదలైనవి ప్రధానమైన విషయాలు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యలో ప్రతిపాదిస్తున్న చర్యలలో ఈ ప్రమాదాలు వెంటనే వ్యక్తం కావడం లేదు. ఈ సర్క్యులర్‌లో 10.2 విధానాన్ని 5ం3ం3ం4 గా మార్చడంతోపాటు ప్రాథమిక పాఠశాలల స్థాయిని తగ్గించడం, ఉపాధ్యాయ పోస్టుల కుదింపు ప్రధానాండంగా కనిపిస్తున్నాయి. ఈ సర్క్యులర్‌పై తగినంత చర్చ జరగకపోతే త్వరలో ఇదే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఇచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వ రంగంలో కూడా 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉన్న 12 (5ం5ం2) సంవత్సరాల పాఠశాల విద్యకు మూడు సంవత్సరాల పూర్వప్రాథమిక విద్యను కలిపి 15 (5ం3ం3ం4) సంవత్సరాల పాఠశాల విద్య అందించడానికి చేసిన ప్రతిపాదన పైకి మంచిదిగానే కనిపిస్తుంది. అయితే ఆ క్రమంలో జరిగే పాఠశాలల పునర్వ్యవస్థీకరణతో ప్రాథమిక విద్య గందరగోళానికి గురయ్యే ప్రమాదం కనిపిస్తున్నది. మన రాష్ట్రంలో ప్రస్తుతం 1 నుంచి 5 తరగతుల వరకు ప్రాథమిక పాఠశాలలు, 1 నుంచి 8వ తరగతి వరకు ప్రాథమికోన్నత పాఠశాలలు, 6 నుంచి 10 వరకు ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. 11, 12 తరగతులను ఇంటర్ విద్యగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు 3, 4, 5 తరగతులను ప్రాథమికోన్నత లేదా ఉన్నత పాఠశాలలో కలపాలని ప్రతిపాదిస్తున్నది. ఇది జరిగితే ప్రాథమిక పాఠశాలలు ఫౌండేషన్ పాఠశాలలుగా మారిపోతాయి. అక్కడ రెండవ తరగతి వరకే విద్య అందుబాటులో ఉంటుంది. అంటే 3, 4, 5 తరగతుల విద్యార్థులు తమ నివాసానికి ఒక కిలోమీటరు సామీప్యంలో ఉండే ప్రాథమిక పాఠశాలలను విడిచిపెట్టి మూడు కిలోమీటర్ల దూర పరిమితిలో ఉండే ప్రాథమికోన్నత పాఠశాలలకు వెళ్ళాలన్న మాట. ఈ తరగతుల బాలలు అంత దూరం నడిచి వెళ్ళగలరా? ప్రభుత్వం వాహనాలు పెడుతుందా? ఈ ప్రతిపాదన అన్నింటికంటే ప్రమాదకరమైనది. ఈ పునర్వ్యవస్థీకరణను సాంకేతికంగా చెప్పాలంటే ప్రాథమిక పాఠశాలల స్థాయిని ఫౌండేషన్ కోర్సు పాఠశాలలుగా తగ్గించటం అని చెప్పాలి. సారాంశంగా చెప్పాలంటే ఇది సుమారు 34 వేల ప్రాథమిక పాఠశాలలను మూసివేయుటమని చెప్పాలి. ఒక్క పాఠశాలను కూడా మూసివేసేది లేదని చెప్తూ వస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పదులవేల ప్రాథమిక పాఠశాలలను మూసివేయడానికే ఈ పునర్వవస్థీకరణ పథకం వేసిందా అనిపిస్తున్నది. ఈ ప్రతిపాదన అమలు జరిగితే ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుక ఉంచబడిన వర్గాల బాలబాలికలు ప్రాథమిక విద్యకు కూడా దూరం అవుతారు. మరొక్క మాట ఇక్కడ చెప్పుకోవాలి. ప్రాథమిక పాఠశాలను ఈ విధంగా రెండు ముక్కలు చేయాలని 'జాతీయ విద్యా విధానం 2020'లో పేర్కొనలేదు. బాల బాలికలకు పూర్వ ప్రాథమిక విద్య నుంచి ఇంటర్ వరకు మొత్తం 15 సంవత్సరాల విద్య అందించాలన్నదే జాతీయ విద్యా విధానానికి ప్రధానమైన విషయం. భౌతికంగా పాఠశాలలను వివిధ రాష్ట్రాలలో వివిధ రకాలుగా నిర్వహించుకోవచ్చని జాతీయ విద్యా విధానం పేర్కొంది. వారు చెప్పిన 5ం3ం3ం4 విధానం అనే విభజన పాఠ్య ప్రణాళికకు సంబంధించినది మాత్రమే గాని పాఠశాలల భౌతిక వ్యవస్థీకరణకు సంబంధించినది కాదు. ఈ ప్రతిపాదనలో భాగంగా 1, 2 తరగతులు ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతాయి. ఆ పాఠశాలకు ఒక యస్.జి.టి టీచర్‌ను కేటాయిస్తారు. అదే పాఠశాలలో ఒక సంవత్సరం నిడివి గల 'పాఠశాల సంసిద్ధత కోర్సు' పెడతారు. ఈ కోర్సు పూర్తిగా కొత్తది. దీనిని ఫౌండేషన్ కోర్సు అంటారు. అయితే 1, 2 తరగతులకు ముందు ప్రవేశపెడుతున్న ఈ కోర్సుకు ప్రత్యేకంగా మానవ వనరులను కేటాయిస్తామని సర్క్యులర్‌లో పేర్కొన్నారు. అంటే అర్హతలు గల ఉపాధ్యాయ పోస్టును కేటాయించరని అర్థం చేసుకోవాలి. వీలయిన చోట్ల అంగన్ వాడీలను లేదా పూర్వప్రాథమిక తరగతులను ఇదే పాఠశాల భవనంలో గాని లేదా ఆవరణలో గాని చేరుస్తారు. పూర్వ ప్రాథమిక (పి.పి-1, పి.పి-2) తరగతులు సదరు పాఠశాల ఆవరణలో ఉన్నా లేకపోయినా మొత్తం ఐదు తరగతులను కలిపి ఫౌండేషనల్ స్కూలు అంటారు. ప్రాథమిక పాఠశాలను 1 నుంచి 5 వతరగతి వరకు యథాతథంగా ఉంచి పాఠశాల సంసిద్ధత కోర్సును అందులోనే ప్రవేశపెట్టి, వీలయిన చోట్ల పూర్వ ప్రాథమిక తరగతులను కూడా అదే పాఠశాలలలో నిర్వహిస్తే, విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిని 20:1ని అభివృద్ధిచేసి ఒక ప్రధానోపాధ్యాయుడిని నియమిస్తే ఈ పాఠశాలలు మెరుగైన ప్రమాణాలను సాధించగలుగుతాయి. ఈ ప్రతిపాదనల ప్రకారం 3, 4, 5 తరగతులను దగ్గరలో ఉన్న ప్రాథమికోన్నత లేదా ఉన్నత పాఠశాలలో కలిపితే ప్రాథమికోన్నత పాఠశాలలలో 3 నుంచి 8వ తరగతి వరకు ఉంటాయి. వీటిలో విద్యార్థి నమోదు 150 దాటితే వాటికి ఉన్నత పాఠశాలలుగా స్థాయోన్నతి కల్పిస్తామని ప్రభుత్వం చెపుతుంది. అయితే అంత నమోదు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలు సుమారు లేవని చెప్పవచ్చు. మరొక విషయమేమంటే తగినంత నమోదు, అవసరమైన వనరులు కలిగి ఉన్న మండలానికి ఒకటి, రెండు ఉన్నత పాఠశాలలలో 11, 12 తరగతులు ప్రవేశపెట్టాలనే ప్రతిపాదన కూడా ఉంది. ఇది మంచి ప్రతిపాదనే. అయితే వనరులు కల్పించడం మాత్రమే కాక 11, 12 తరగతులు బోధించడానికి పి.జి.టి లను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలి. కాంట్రాక్ట్ అధ్యాపకులను నియమించే ఆలోచన చేస్తే ప్రయోజనం శూన్యం. ప్రభుత్వ ప్రతిపాదనలో మరొక ముఖ్యమైన విషయం ఉపాధ్యాయుల పునః కేటాయింపు. ఇప్పుడు పాఠశాలల పునర్వ్యవస్థీకరణ రూపంలో వచ్చిన ఈ ప్రతిపాదనలు ఉపాధ్యాయులను మిగులుగా చూపించే అవకాశం ఉంది. సరాసరిన మూడు ప్రాథమిక పాఠశాలలలో ఉన్న 3, 4, 5 తరగతుల బాలబాలికలను ఒక ప్రాథమికోన్నత లేక ఒక ఉన్నత పాఠశాలలో కలిపివేసే అవకాశం ఉంది. మూడు ప్రాథమిక పాఠశాలలలో కనీసం ఆరుగురు ఉపాధ్యాయులు ఉంటారు. ఇందులో ముగ్గురు ఉపాధ్యాయులను అదే పాఠశాలలో ఫౌండేషన్ కోర్సు కొరకు కేటాయిస్తారు. మిగిలిన ముగ్గురు ఉపాధ్యాయులను విలీనం చేసుకున్న ప్రాథమికోన్నత లేదా ఉన్నత పాఠశాలలకు అవే తరగతులను నిర్వహించడానికి కేటాయిస్తారనే హామీ ఏమీ లేదు. విలీనం చేసుకున్న ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రాథమిక విభాగంలో ఇప్పటికే ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటారు. విలీనం తరువాత బాలల నమోదు 60 దాటితే మూడవ పోస్టు ఇస్తారు. అంటే మూడు ప్రాథమిక పాఠశాలల స్థాయిని కుదించడం ద్వారా మిగిలిన మూడు పోస్టులలో ఒకరిని మాత్రమే విలీనం చేసుకున్న ప్రాథమికోన్నత పాఠశాలకు కేటాయిస్తారు. అంటే మూడు ప్రాథమిక పాఠశాలలను ఫౌండేషన్ పాఠశాలలుగా కుదిస్తే రెండు ఉపాధ్యాయ పోస్టులు మిగులుతాయి. ఎంత కనీసంగా లెక్కవేసినా 34 వేల ప్రాథమిక పాఠశాలల స్థాయిని కుదించినప్పుడు 15 వేల పోస్టులు మిగులు తేలుతాయి. బాలబాలికలకు విద్య దూరం అవుతుంది. ప్రభుత్వానికి పోస్టులు మిగులుతాయి. మొత్తానికి జాతీయ విద్యావిధానం అమలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం గందరగోళం సృష్టిస్తున్నది. సుమారు 34 వేల ప్రాథమిక పాఠశాలలను ఫౌండేషన్ పాఠశాలలుగా కుదించడం, బాలబాలికలకు 3, 4, 5 తరగతులను దూరం చేయడం, ఉన్నత పాఠశాలలలో మాధ్యమాన్ని ఎంచుకునే అవకాశాన్ని కూడా రద్దుచేయడం, పదుల వేల ఉపాధ్యాయుల పోస్టులను మిగులు తేల్చడం, రాబోయే మూడు సంవత్సరాలు కూడా డి.యస్.సి వేయకుండా కాలయాపన చేయడం, ఈ పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రధాన లక్షణాలుగా కనిపిస్తున్నాయి.






## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ నూతలపాటి వెంకట రమణను మర్యాద పూర్వకంగా కలిసిన నందిగామ న్యాయవాదులు

నందిగామజూన్ 17, ప్రజాపాలన ప్రతినిధి: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ నూతలపాటి వెంకటరమణను నందిగామ బార్ అ సోసియేషన్ ఆధ్వర్యంలో నందిగామ న్యాయవాదు లు బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.నందిగామ లో కోర్టు ల నిర్మాణానికి అవసరమైన మౌలికమైన వసతులు గురించి వివరించారు.నందిగామ కోర్టు నిర్మాణానికి అవసరమైన పనులకు ఆయన సానుకూలంగా స్పం దించారు ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ నూతలపాటి వెంకట రమణ నందిగామతో ఉన్న అనుబంధాన్ని జ్ఞా పకం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ బా ర్ అసోసియేషన్ అధ్యక్షుడు తలమాల డేవిడ్ రాజు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొందలపాటి రామకృష్ణ, న్యాయవాదులు మట్టా ప్రసాద్, షేక్ కరీ ముల్లా, రంగా రావు, మన్నెం నారాయణ రావు ప లు వురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## తెదేపా కార్పొరేటర్ అక్రమ అరెస్టును ఖండించిన మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు

ఒంగోలు,జూన్17(ప్రజాపాలన ప్రతినిధి):గ్రూప్-1 ఏపీపీఎస్సీ ప్రధాన పరీక్ష జవాబు పత్రాలను డిజిటల్ పద్ధతిలో దిద్దించడాన్ని నిరసిస్తూ, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ పిలుపు మేరకు ఏపీపీఎస్సీ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి హాజరవుతారనే ఉద్దేశంతో ఒంగోలు పార్లమెంటు విద్యార్థి విభాగం అధ్యక్షులు ఒంగోలు నగర 26వ డివిజన్ కార్పొరేటర్ తిప్పరమల్లి రవితేజను పోలీసులు బుధవారం అక్రమంగా అరెస్టు చేశారు. రాత్రి మొత్తం స్టేషన్లో నిర్బంధించారు. పోలీసుల తీరును నిరసిస్తూ గురువారం ఉదయం భారీగా తెదేపా నాయకులు, కార్యకర్తలు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ముట్టడించారు. తెదేపా నాయకులు సి. ఐ పై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసేందుకు కార్యాలయానికి వెళ్లారు. అనంతరం తక్షణమే విద్యార్థి నాయకుడిని విడుదల చేశారు. ఈ సందర్భంగా పోలీసు చర్యలను దామచర్ల జనార్దన్ రావు తీవ్రంగా తప్పుబట్టారు. విద్యార్థులు సమస్యల మీద పోరాటం చేస్తున్న మా పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు.

## నలుగురు ఎనర్జీ అసిస్టెంట్‌ను నియమించిన విద్యుత్ శాఖ




కారంపూడి..జూన్17..ప్రజాపాలన ప్రతినిధి :విద్యుతు సరఫరాలో వచ్చే అంతరాయాలను నివరించేందుకు మండలంలో నలుగురు ఎనర్జీ అసిస్టెంట్స్ కృషి చేస్తున్నారు అని గురజాల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దశరధన్ తెలిపారు వీరికి కేటాయించిన గ్రామాలలో అందుబాటులో 24 గంటలు ఉంటూ మంచి సేవలు చేస్తారని వీరికి విద్యుత్ సంస్థ ఫోన్ సింమ్స్ పంపిణీ చేశామన్నారు ఏమైనా విద్యుత్ సమస్యలు వస్తే వారికీ ఫోన్ చేసి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.ఒప్పిచర్ల 9581224608, పేటసన్నెగండ్ల 9581224610 మిరియాల 9581224609 చిన్నగార్లపాడు 9581224601 ఈ ఫోన్ నెంబర్లకు నెంబర్లకు చేయాలన్నారు.

## రేపు పొన్నూరు లో వర్చువల్ లోక్ అదాలత్

పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి:ఈ నెల 19 వ తేదీన శనివారం స్థానిక కోర్టులో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వర్చ్యువల్ లోక్ అదాలత్ జరుగుతుందని మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సత్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిమినల్, సివిల్, చెక్ బౌన్స్ తదితర అన్నిరకాల కేసులు ఇరువర్గాల కక్షిదారులు రాజీ మార్గంలో పరిష్కారం పొందవచ్చని తెలిపారు. కక్షిదారులు హాజరు కాకుండా వాట్సప్ ద్వారా సంప్రదించాలని సూచించారు. క్రిమినల్ కేసులు అయితే సెల్.9985283571కు,సివిల్ కేసులు అయితే 9441034897 కు వాట్సప్, ఎస్సెమ్మెస్,ఇ-మెయిల్ ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## మైఖేల్ కు మాతృవియోగం

**ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్యే కిలారి రోశయ్య**



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి : పొన్నూరు - నిడుబ్రోలు ఫాస్టర్స్ ఫెలోషిప్ కార్యదర్శి, బ్లెస్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు కొంగల మైఖేల్ మాతృమూర్తి కొంగల శారమ్మ (81) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆమె ఏడుగురు కుమారులు, ఇరువురు కుమార్తెలకు జన్మనిచ్చారు. గృహిణిగా, తల్లిగా ఆమె ప్రధాన భూమికను పోషించారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యఆవేదన వ్యక్తం చేశారు. మైఖేల్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# జగనన్న ఇళ్ల కాలనీలను ప్రణాళికా బద్ధంగా నిర్మించాలి:జాయింట్ కలెక్టర్ డా. కె.మాధవీలత



విజయవాడ, జూన్ 17, ప్రజాపాలన ప్రతినిధి: జగనన్న ఇళ్ల కాలనీలు గడువులోగా పూర్తిచేసేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలనీ జాయింట్ కలెక్టర్ డా. కె. మాధవీలత ఆదేశించారుజగనన్న ఇళ్ల కాలనీల నిర్మాణాలపై ట్రిపుల్ ఐటీ సమావేశపు హాలులో బుధవారం నూజివీడు డివిజన్ స్థాయిలో రెవిన్యూ, గృహనిర్మాణం, తదితర శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఇళ్ల లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తిచేసుకోవడంలో అధికారులు పూర్తిస్థాయి తోడ్పాటు అందించాలన్నారు. పేదలందరికీ ఇళ్ళు పథకం కింద అర్హులైన ప్రతీ ఒక్కరికీ పక్కా గృహం అందించేందుకు రాష్ట్రం ప్రభుత్వం పెద్ద ఎత్తున గృహాలు అందించే కార్యక్రమాన్నిఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని, అటువంటి కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్ణీత గడువు లోగా పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణ పనులను ఈ నెలాఖరు లోగా ఎట్టి పరిస్థితులలోనూ ప్రారంభించాలన్నారు. లబ్దిదారులకు ఇళ్ల స్థలాల పట్టాల జియో టాగింగ్ పనులను గురువారం నాటికీ పూర్తి చేయాలన్నారు. కాలనీలు నిర్మించడమంటే పేదలకు ఇళ్ళు నిర్మించడం ఒక్కటే కాదని, ఆయా కాలనీలలో ప్రజలు నివసించేందుకు అనువుగా పూర్తిస్థాయిలో వసతుల కల్పనపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. త్రాగునీరు, రోడ్లు, విద్యుత్, వీధి దీపాలు, డ్రైనేజీ, తదితర మౌలిక సదుపాలయాలన్నింటినీ కల్పించాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా, జగనన్న ఇళ్ల కాలనీల వద్ద నిల్వలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణ ప్రదేశంలో ఇళ్ల నిర్మాణాలకు క్యూరింగ్ నిమిత్తం ప్రతీ లే అవుట్ వద్ద నీటి వసతి కోసం బోర్లు ఏర్పాటు చేయాలన్నారు. లబ్ధిదారులకు ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.జిల్లాలో 3 లక్షల మంది పేదలకు ఇళ్లస్థల పట్టాలు పంపిణి చేసాం: జేసీ మాధవీలత.: జిల్లాలో 3 లక్షల మందికి పైగా నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేశామని జాయింట్ కలెక్టర్ డా. కె. మాధవీలత చెప్పారు. 1700 లే అవుట్ లను అభివృద్ధి చేశామని, పట్టణ ప్రాంతాలలో 1. 50 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థల పట్టాలు పంపిణి చేశామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ హౌసింగ్ శ్రీవాసు నూపూర అజయ్ కుమార్, సబ్ కలెక్టర్ ప్రతిష్ట మంగైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక , గృహ నిర్మాణ శాఖ పిడి కె. రామచంద్రన్, ఈ ఈ శ్రీదేవి, నూజివీడు డివిజన్లలోని తహసీల్దార్లు , ఎంపిడిఓ లు, మునిసిపల్ కమీషనర్ లు, ఆర్.డబ్ల్యూ.ఎస్., గనులు, విద్యుత్ , తదితర శాఖల అధికారులు.

## విత్తన శుద్ధి కొరకు బీజామృతం చాలా మంచిది

**ప్రకృతి వ్యవసాయ ప్రొఫెషనల్ రిసోర్స్ పర్సన్ జయ నాయక్**

పులివెందుల,ప్రజాపాలన ప్రతినిధి : లింగాల మండలం కోమన్నూతల గ్రామ సమాఖ్య కార్యవర్గ సమావేశంలో బీజామృతం తయారు చేయు విధానాన్ని ప్రకృతి వ్యవసాయ ప్రొఫెషనల్ రిసోర్స్ పర్సన్ జయ నాయక్ కె ఎఫ్ డబ్ల్యూ రిసోర్స్ పర్సన్ భాస్కర్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలణ సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఖరీఫ్ పంట కాలం ప్రారంభదశలో రైతులు పలు రకాల పంటలు సాగు చేయుటకు సన్నద్ధమవుతున్నారు. ఇలాంటి సందర్భంలో విత్తన శుద్ధి కొరకు బీజామృతం ఉపయోగపడుతుందని, విత్తన శుద్ధి ద్వారా మొలక శాతం అధికమై విత్తనం ద్వారా వ్యాప్తి చెందే వైరస్లను మరియు వ్యాధులను చీడ-పీడలు మరియు తెగుళ్లను నివారిస్తుందని ఏపీఎం తెలిపారు. బీజామృతాన్ని వరి నారు మిరప నారు టమోటా నారు అరటి పిలకలు, వంగ నారు మొదలైన వాటిని బీజామృతం లో నారు వేరు వరకు ముంచి నాటడం వలన వేరు ద్వారా వచ్చే వైరస్లు మరియు చీడపీడలు అరికట్టి మొలకెత్తిన శాతాన్ని పెంపొందించవచ్చును. విత్తనాలు పంటలైన కంది అలసంద అనుములు మినుములు ఆముదము పెసలు కందులు ఉద్దులు కొర్రలు జొన్నలు సామలు మొదలైనటువంటి విత్తనాల పైన బీజామృతం చల్లి నీడలో ఆరబెట్టి విత్తడం వలన అధిక శాతం మొలకెత్తి విత్తనం ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్లను చీడపీడలను నివారించుకోవచ్చు అని మహిళా రైతులకు వివరించారు. బీజామృతం తయారు చేయుటకు కావలసిన పదార్థాలను ఐ సి ఆర్ పి శ్రీదేవి ఆధ్వర్యంలో 20 లీటర్ల నీళ్లు ఐదు లీటర్ల ఆవు మూత్రము 50 గ్రాముల సున్నము గుప్పెడు పుట్ట మట్టి కలిపిన ద్రావణంలో పలుచని బట్టలో 5కేజీ ల ఆవు పేడను మూటగట్టి ద్రావణం లో వేలాడదీయలి. 12 గంటల నిల్వ ఉంచిన తర్వాత స్వచ్ఛమైనటువంటి బీజామృతం తయారవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ జ్యోతి గ్రామ సమాఖ్య అసిస్టెంటు రమణయ్య రమణయ్య గ్రామ సమాఖ్య కార్యవర్గ సభ్యులు డ్వాక్రా లీడర్లు పాల్గొన్నారు

## ఆక్రమణ తొలగింపు - ఫ్రీ లెఫ్ట్ కు ఏర్పాటు



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: పట్టణ ప్రజలను, ప్రయాణీకులను సుదీర్ఘకాలంగా పట్టి పీడిస్తున్న ట్రాఫిక్ సమస్యకు చరమగీతం పాడాలన్న సద్దుద్దేశంతో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పొన్నూరు పట్టణాన్ని ట్రాఫిక్ ఫ్రీ టౌన్ గా చేయాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం పట్టణ ప్రధాన కూడళ్ళలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కాలినడకన పర్యటించి ఏఏ మార్గాల వద్ద ఫ్రీ లెఫ్ట్ లుగా మార్చాలి, ఎక్కడెక్కడ ఆక్రమణలను తొలగించాలి తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అధికారులను అదేశించి 24 గంటలు గడవకముందే గాంధీబొమ్మ సెంటర్ లోని గాంధీ విగ్రహం ముందు ఉన్న ఆక్రమణలను తొలగించడంతో పాటు అదే సెంటర్ లోని పొన్నూరు వైపు నుంచి కసుకర్రు రోడ్డు వైపుకు తిరిగే మలుపు ప్రాంతాన్ని ఫ్రీ లెఫ్ట్ గా చేసేందుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను సైతం తొలగించారు. దీంతో ఒక్కసారిగా ఆ సెంటర్ అంతా విశాలంగా మారిపోయింది. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కొరకు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చేస్తున్న సూచనలను, ఆదేశాలను, ఆలోచనలను అధికారులు ఇదే విధంగా అమలు జరిపితే పొన్నూరు పట్టణం శోభాయమానంగా తయారవుతుందన్న అభిప్రాయాలను పలువురు పురప్రజలు వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా రోడ్డు వెడల్పు జరిగితేనే శాశ్వత పరిష్కారం లభిస్తున్నారు.

## కరోనా మృతులకు 10లక్షలు సహాయం అందించాలి

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సైదా డిమాండ్**



కారంపూడి.జూన్17..ప్రజాపాలన ప్రతినిధి :భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కారంపూడిలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మరియు మండల కార్యదర్శి బుధవారం సైదా దీక్ష చేపట్టటం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలనుండి కరోనా బారిన పడి ఎందరో చిన్న, మధ్యతరగతి కుటుంబాల వారు చనిపోవటం జరిగిందని ఇంట్లో పిల్లలు చనిపోయి తల్లితండ్రులు అనాథలై అలాగే పెద్దలు చనిపోయి పిలలు ఆనాథలై ఏంటో మంది ఇబ్బందులు పడుతున్నారని అలాంటి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం మానవత్వంతో అలోచించి కరోనా సోకి మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని అయన ప్రభుత్వన్ని కోరారు. అలాగే కరోనా తో మృతి చెందిన కుటుంబాలలో ఎవరికైనా ఒకరికి ఉపాధి చూపాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ డిమాండ్ చేస్తుందని సైదా అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కరోనా తో మృతి చెందిన కుటుంబానికి 10 లక్షలు ఆర్థిక సహాయం అందించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం ఏరియా అధ్యక్షుడు కోరాకుల. వెంకటశివయ్య, కార్యదర్శి మేకపోతు. చిన్న కోటిరెడ్డి, సిపిఐ నాయకులు గాలం. శ్రీను, సుభాని, కారంపూడి పట్టణ కార్యదర్శి సురే. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబికి పట్టుబడ్డ గిద్దలూరుహెడ్ కానిస్టేబుల్



గిద్దలూరు,జూన్17(ప్రజాపాలన ప్రతినిధి):గిద్దలూరు హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య గురువారం లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టు బడ్డారు. రామాపురం గ్రామానికి చెందిన ఇరువురు దాయాదుల మధ్య చోటు చేసుకున్న భూవివాదానికి సంబంధించిన విషయంలో వచ్చిన ఫిర్యాదునుపై సదరు కేసును పోలీసు అధికారుల ఆదేశాలతో రిజిస్టర్ చేసిన వెంకటయ్య, అనంతరం ఫిర్యాదు దారునుండి 5వేల రూపాయలు ముందుగా లాయర్ ఖర్చుల కింద 5 వేల రూపాయలు తీసుకున్నాడు. ఆ తరువాత మరో 5వేల రూపాయలు డిమాండ్ చేశారు. దీంతో బాధిత వ్యక్తి సీఎం డ్యాష్ బోర్డుకి,స్పందనకు ఆన్ లైన్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం లంచం తీసుకుంటుండగా ఎసిబికి పట్టుబడ్డాడు. అధికారులు వెంకటయ్య ను అరెస్ట్ చేశారు.

## పన్నుల వడ్డన కేంద్ర ప్రభుత్వం చలువే సిపియం రాష్ట నాయకులు జాలా అంజయ్య

కందుకూరు,జూన్17(ప్రజాపాలన ప్రతినిధి): కందుకూరు పట్టణం మున్సిపాలిటీ ముందు పన్నుల విధానం మీద సిపిఎం పార్టీ పట్టణ పౌర సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంగురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య పాల్గొన్నారు. అంజయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కరోనా లో ప్రజలందరూ ఇబ్బంది పడుతుంటే మున్సిపల్ చట్టాల్లో మార్పులు తెచ్చి ప్రజలపై భారాలు మోపిందని దానిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని విమర్శించారు మున్సిపాలిటీలు ప్రజలకు సేవలు అందించాల్సిన అవసరం లేకుండా ప్రైవేటు వ్యక్తులకు విజయ విధంగా ఈ విధానాలు ఉన్నాయని వీటివల్ల ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని విమర్శించారు ఈరోజు పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగితే పార్టీ ప్రభావం అన్నిటి మీద పడుతుందని ధరలు పెరుగుతున్నాయని అవి మళ్లీ ప్రజలపై భారాలు మారుతున్నాయని అందుకని కేంద్ర ప్రభుత్వ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేఖించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ కే మున్వర్ సుల్తానా ఎస్ ఏ గౌస్ ఓ రామ కోటయ్య గారు రు ఎం కోటేశ్వరరావు టి వెంకట్రావు డి శ్రీను ఎస్కే మల్లికా ఎస్ కే షఫీ డి రామ్ మూర్తి గారు రు నజీర్ మౌలానా తదితరులు పాల్గొన్నారు అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చారు.

## బెల్లంకొండ లో ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు

బెల్లంకొండ: (ప్రజా పాలన) :మండల కేంద్రంలోని గురువారం స్థానిక పంచాయతీ కార్యదర్శి దుర్గారావు సర్పంచ్ గడ్డి పర్తి జ్యోతి సముద్రం ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా వీధుల్లో సైడ్ కాలువలలో పూడికతీత పనులను పారిశుద్ధ కార్మికుల చేత తీయించడం జరిగింది తీయించిన మురికి కాలువలలో వాసన రాకుండా బ్లీచింగ్ చెల్లించే కార్యక్రమం చేపట్టారు అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు ఇంటిలో వచ్చిన చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా పారిశుధ్య వాహనం ప్రతి వీధిలో కి వస్తుందని వచ్చినప్పుడు ఆ చెత్త చెదారాన్ని పారిశుధ్య కార్మికులకు అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు





## ఫ్రంట్‌లైన్ వర్కర్లకు.. కొవిడ్ క్రాష్ కోర్సు ఈ నెల 18న ప్రారంభించనున్న ప్రధాని.. లక్ష మందికి శిక్షణ

దిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి : కొవిడ్ మూడో దశ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఆరోగ్య కార్యకర్తల కొరత తీర్చేందుకు భారత ప్రభుత్వం నిర్ణయించింది. వైద్య, ఆరోగ్య రంగంలో ప్రస్తుత, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కొవిడ్ ఫ్రంట్‌లైన్ వర్కర్లకు శిక్షణ ఇచ్చేందుకు క్రాష్ కోర్సును ప్రవేశపెట్టింది. ఈ నెల 18న ఉదయం 11 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం 3.0 కింద 'కస్టమైజ్డ్ క్రాష్ కోర్స్ ప్రోగ్రామ్ ఫర్ కొవిడ్ 19 ఫ్రంట్‌లైన్ వర్కర్స్' పేరిట సుమారు లక్ష మందికి పైగా శిక్షణ ఇవ్వనున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. దేశవ్యాప్తంగా 26 రాష్ట్రాల్లోని 111 కేంద్రాల్లో శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపింది. ఇందుకోసం రూ.276 కోట్లు ఖర్చు చేయనున్నట్టు పేర్కొంది. హోంకేర్, ప్రాథమిక, అడ్వాన్స్, అత్యవసర సహాయం, శాంపిల్ సేకరణ, వైద్య పరికరాల నిర్వహణ లాంటి ఆరు అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించింది. దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సైతం 5 వేల మంది ఆరోగ్య కార్యకర్తలను నియమించనున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే.

## జగనన్న స్వచ్ఛ సంకల్పం, ఫీవర్ సర్వేపై సమావేశం



పెనుగంచిప్రోలు 17జూన్(ప్రజాపాలన) గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న స్వచ్ఛ సంకల్పం, ఫీవర్ సర్వే, మరియు కోవిడ్ మొదలగు అంశాలపై సమావేశం నిర్వహించారు, మండలంలో ప్రతి గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించాలని, కరోనా నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని ఈ సమా వేశంలో చర్చించారు, ఈ సమావేశంలో పెనుగంచి ప్రో లు మండల అభివృద్ధి అధికారి బి. రాజు, మండల తాసిల్దార్ యం.శారద, డాక్టర్ అనిల్ కుమార్, పంచా యతీ కార్యదర్శులు, మండలంలోని నూతనంగా ఎ న్నిక కాబడిన సర్పంచులు, ఉప సర్పంచులు, మండ ల స్థాయి అధికారులు, సచివాలయం ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష



వేటపాలెం, జూన్ 17 (ప్రజాపాలన): మండలంలో చేపట్టవలసిన పలు అభివృధి పనులపై తహశీల్దార్ కె ఎల్ మహేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్ష సమావేశంలో అభివృధి పనులపై చేపట్టలసిన చర్యల గురించి విఆర్ఓ, సర్వేయర్లతో చర్చించారు. ప్రతి సచివాలయంలో మిల్క్ యూనిట్ లు ప్రారంభించడానికి స్థల సేకరణ చేపట్టాలన్నారు. అలాగే ప్రారంభమైన అంగన్వాడి స్కూల్స్, సచివాలయాల నిర్మాణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సిసిఆర్‌సి కార్డుల నమోదు,90 రోజుల్లో హౌసింగ్ సైట్స్ కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కాసయ్య, మండల సర్వేయర్ శ్రీనివాసరావు, సచివాలయ సర్వేయర్లు, విఆర్ఓలు పాల్గొన్నారు.

## కర్ఫ్యూ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు: ఎస్సై. కె.రాజశేఖర్

బెల్లంకొండ (ప్రజా పాలన) మండలం లోని ప్రజలందరూ కర్ఫ్యూ నిబంధనలను పాటించాలని స్థానిక ఎస్ఐ. రాజశేఖర్ తెలిపారు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సడలింపు ఉంటుందని ఆ తర్వాత కర్ఫ్యూ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని లేనియెడల అలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు కర్ఫ్యూ సమయంలో ప్రభుత్వం ప్రకటించిన కొన్ని వాటిని సడలింపు ఉంటుందని వారు తెలిపారు సమయం లోపే అన్ని పనులు ముగించుకోవాలని సమయం మించిన తర్వాత ఎవరైనా సరే కర్ఫ్యూ కు ఆటంకం కలిగిస్తే అలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్ వేణు సిబ్బంది పాల్గొన్నారు



# సీపీఎంలో పెరుగుతున్న నేరచరితులు

సమకాలీన పరిస్థితుల్లో నేరచరితులు, కోట్లకు పడగలెత్తిన ప్రజాప్రతినిధులు లేని రాజకీయాలను ఊహించలేం. అసలు అలాంటి ఆలోచన చేయడమే అత్యాశ అవుతుంది. ప్రాంతీయ పార్టీలు, జాతీయ పార్టీల్లో కొంతవరకు ఇటువంటి పరిస్థితులను చూడగలం. కానీ సిద్ధాంత నిబద్ధత, క్రమశిక్షణ, అభ్యుదయ భావాలు గల, ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేసే పార్టీల్లోనూ ఇలాంటి పరిస్థితులు ఇప్పుడు చూస్తున్నాం. ఇటీవల జరిగిన అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కేరళ విలక్షణతను ప్రదర్శించింది. నాలుగున్నర దశాబ్దాల చరిత్రను తిరగరాస్తూ అక్కడి ప్రజలు అధికార పార్టీకి రెండోసారి అధికారాన్ని అప్పగించారు. దేశవ్యాప్తంగా వామపక్ష ప్రాభవం కొడిగడుతున్న వేళ కేరళ ప్రజలు వామపక్ష కూటమిని గెలిపించి దానికి జీవం పోశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా నీతి, నిజాయతీ, సచ్ఛరిత గల, మచ్చలేని నాయకులు మంత్రులు కావాలని కోరుకోవడం సహజం. కానీ పినరయి విజయన్ పూర్తిగా కొత్తవారితో ఏర్పాటు చేసిన మంత్రివర్గాన్ని చూసిన తరవాత ఇలాంటి అభిప్రాయం కలగదు. ఇది ఆందోళన, ఆవేదన కలిగించే విషయం. దిగజారుతున్న ప్రజాస్వామ్య, నైతిక విలువలకు నిదర్శనం. మే 20న ప్రమాణం చేసిన 20 మంది కేరళ మంత్రుల్లో దాదాపు 65 శాతం మంది నేరచరితులే. ఇది ఎవరో గిట్టని వారు చెప్పిన విషయం కాదు. మంత్రుల ఎన్నికల అఫిడవిట్లను లోతుగా పరిశీలించిన ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం (ఏడీఆర్-అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్), కేరళ వాచ్ తేల్చిన అంశమిది. కేవలం మంత్రులే కాదు స్వయంగా ముఖ్యమంత్రి పినరయి విజయన్ పైనే క్రిమినల్ కేసులు ఉండటం గమనార్హం. ఇక ముఖ్యమంత్రి అల్లుడు, తొలిసారి శాసనసభ కు ఎన్నికైన పి.ఎ. మహమ్మద్ రియాస్ పైన క్రిమినల్ కేసులున్నాయి. విద్యార్థి సంఘ నాయకుడిగా రాజకీయ అరంగ్రేటం చేసిన రియాస్ బేపూర్ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. కేసులున్నప్పటికీ ఆయనకు తన మామ, ముఖ్యమంత్రి అయిన పినరయి విజయన్ కీలకమైన పీడబ్ల్యూడీ, పర్యాటక శాఖలను కేటాయించారు. సీపీఎంకు చెందిన పి.రాజీవ్, వి.శివన్ కుట్టి, సాజి చెరియన్, వి.ఎన్.వాసవన్, ఆర్. బిందు, వీణా జార్జ్, వి. కె.ఎన్. బాలగోపాల్, కె.రాధాక్రిష్ణన్, ఎంవీ గోవిందన్ మాస్టర్ లపై క్రిమినల్ అభియోగాలు ఉన్నాయి. కేవలం సీపీఎంకు చెందిన మంత్రులే కాకుండా మంత్రివర్గంలోని ఇతర పార్టీల మంత్రులపైనా క్రిమినల్ కేసులు ఉండటం గమనార్హం. సీపీఐకు చెందిన పి.ప్రసాద్, జె.చించురాణి, జి.ఆర్. అనిల్, కె.రాజన్ నేరచరిత కలిగి ఉన్నట్లు ఏడీఆర్ పేర్కొంది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్ సీ పీ) కు చెందిన ఏకైక మంత్రిఎ.కె.నసీంద్రన్ పైనా క్రిమినల్ అభియోగాలు నమోదయ్యాయి. ఇండియన్ నేషనల్ లీగ్ (ఐ ఎన్ ఎల్)కు చెందిన ఏకైక మంత్రి అహ్మద్ దేవర్కోల్ విల్ పైనా అభియోగాలను పోలీసులు నమోదు చేశారు. తిరువళ్ల నుంచి ఎన్నికైన జనతాదళ్ (సెక్యులర్) పార్టీకి చెందిన కె.క్రిష్ణన్ కుట్టి నేరచరితుడే. తిరువనంత పురం వెస్ట్ నుంచి జేకేసీ (జనాధిపత్య కేరళ కాంగ్రెస్) పార్టీ తరఫున ఎన్నికైన ఆంటోనీ రాజ్ సైతం నేర అభియోగాలను ఎదుర్కొంటున్నారు. ఇడుక్కి నుంచి అసెంబ్లీకి ఎన్నికైన కేఎంసీ పార్టీ కేరళ కాంగ్రెస్ (మణి) ఎమ్మెల్యే రోజీ అగస్టిన్ కూడా నేరచరితను కలిగి ఉన్నారు. నేషనల్ సెక్యులర్ కాన్ఫరెన్స్ (ఎన్ ఎస్ సి) పార్టీకి చెందిన వి. అబ్దుల్ రహమాన్ కూడా అభియోగాలను ఎదుర్కొంటున్నారు. కేసులు ఉన్నంత మాత్రాన తాము నేరస్తులు కాదన్న వాదన్న ఆయా మంత్రుల నుంచి వినపడవచ్చు. దీనిని పూర్తిగా తోసిపుచ్చడం కూడా కష్టమే. ఈ వాదన సంప్రదాయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు చేయడంలో అర్థముంది. ఎందుకంటే అవి వ్యక్తిమీద ఆధారపడ్డ పార్టీలు. కానీ వామపక్షాలు ఇందుకు భిన్నమైనవి. అవి వ్యక్తిమీద ఆధారపడిన పార్టీలు కావు. సిద్ధాంత బలం గల, క్రమశిక్షణకు, నైతిక విలువలకు పెద్దపీట వేసే నిబద్ధత గల పార్టీలు. వాటి నుంచి వచ్చే ఇలాంటి సమర్థింపులను ప్రజలు హర్షించలేరు.

# తగ్గుతున్న నిరుద్యోగిత రేటు

ముంబై, జూన్ 17, :పరిస్థితులు కొద్దిగా చక్కబడ్డాయి. దేశమంతటా ఇప్పుడు అనెంప్లాయ్మెంట్ రేటు (నిరుద్యోగం) ఆరు వారాల్లో అత్యంత తక్కువగా.. అంటే 8.7 శాతంగా నమోదయ్యింది. కరోనా వైరస్ కేసులు పడిపోవటం వల్ల రాష్ట్రాలు లాక్‌డౌన్‌లను /రిస్ట్రిక్షన్లను తొలగిస్తున్నాయి. ఇన్‌ఫార్మల్ సెక్టార్లో కార్యకలాపాలపై రిస్ట్రిక్షన్లను సడలించడం వల్లే రికవరీ కనిపిస్తోందని ఎకనమిస్టులు అంటున్నారు. ఇప్పటికీ జాబ్ కట్స్ కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ ఏడాది జూన్ 13 తో ముగిసిన వారంలో పట్టణాల్లో నిరుద్యోగం 9.7 శాతానికి పడిపోయింది. ఇదే ఏడాది మే నెలలో నెలవారీ నిరుద్యోగిత రేటు 14.7 శాతంగా రికార్డయిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఈఈ) తెలిపింది. మునుపటి వారాలతో పోల్చితే ఇది మరింత తక్కువగా ఉంది. ఈ ఏడాది మే 30 తో ముగిసిన వారంలో పట్టణ నిరుద్యోగిత రేటు 17.88 శాతం కాగా, ఇది గత వారం 8.18 శాతం కంటే తక్కువగా రికార్డయింది. అంతకుముందు వారంతో పోలిస్తే 3.6 శాతం పాయింట్లు తక్కువగా ఉంది. పల్లెటూళ్లలో ఈ నెల 13 తో ముగిసిన వారంలో జాబ్‌లాస్ రేటు 8.23 శాతానికి చేరుకుంది. మే నెలలో ఇది 10.63 శాతంగా ఉంది. సీఎంఐఈ డేటా ప్రకారం, మే నెలలో జాతీయ నిరుద్యోగిత రేటు దాదాపు 12 శాతం ఉంది. అయితే, జనవరి? ఏప్రిల్ మధ్య ఉన్న నెలవారీ నిరుద్యోగిత రేట్ల కంటే తాజా అనెంప్లాయ్మెంట్ రేటు ఇప్పటికీ ఎక్కువగా ఉంది. అప్పుడు ఇది 6.52శాతం ?7.97శాతం మధ్య ఉంది. అనెంప్లాయ్మెంట్ రేటు ఏప్రిల్‌లో 7.97శాతం ఉండటంతో 34 లక్షల మంది శాలరీడ్ ఎంప్లాయిన్ జాబ్స్ కోల్పోయారు. ఇదేకాలంలో మొత్తం 73.5 లక్షల మంది జాబ్స్‌కు దూరమయ్యారు. లాక్‌డౌన్ అమల్లో ఉన్న 2020 ఏప్రిల్‌లో జాతీయ అనెంప్లాయ్మెంట్ రేటు 23.52 శాతానికి చేరుకుంది. ఈ ఏడాది జనవరిలో ఇది 6.52 శాతానికి పడిపోయింది. అయితే, సెకండ్ వేవ్ వల్ల ఏప్రిల్? మే నెలల్లో ఉద్యోగాల మార్కెట్ మళ్లీ తగ్గింది. ఈ రెండు నెలల్లో దాదాపు 2.3 కోట్ల మంది జాబ్స్ పోయాయి. వీరిలో శాలరీడ్, నాన్?శాలరీడ్ ఉద్యోగాలు ఉన్నాయి. మెడికల్, పెట్రోల్, డీజిల్ భారం పెరగడంతో చాలా మంది అత్యవసర వస్తువులు మాత్రమే కొంటున్నారని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా తెలిపింది. చాలాకాలం లాక్‌డౌన్లు ఉండటం కస్టమర్ సెంటిమెంట్ బలహీనంగా ఉందని తెలిపింది. టీకా కవరేజ్ ఇంకా వేగవంతమైతే, ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో జీడీపీ రేటు 9.5శాతం వరకు ఉండవచ్చునని ఈ రేటింగ్ సంస్థ అంచనా వేసింది. సీఎంఐఈ డేటా ప్రకారం.. ఈ నెల 13 తో ముగిసిన వారంలో జాతీయ కార్మిక శక్తి పార్టిసిపేషన్ 39.75శాతంగా ఉంది. చాలా రాష్ట్రాలు లాక్‌డౌన్లను క్రమంగా సడలించడం వల్ల ఇన్‌ఫార్మల్ సెక్టార్లోని కార్మికులకు చిన్న వ్యాపారవేత్తలు తిరిగి పని ఇచ్చారని మార్కెట్ ఎక్స్‌పర్టులు చెప్పారు. ఫార్మల్ సెక్టార్ మాత్రం ఇంకా కష్టపడుతూనే ఉంది. డిమాండ్ పెరగడం, ఫ్యాక్టరీలో ప్రొడక్షన్ సాధారణస్థాయి రావడం, ఎకానమీ రికవరీ సాధ్యపడితే ఫార్మల్ సెక్టార్ ఉద్యోగులకు పనిదొరుకుతుందని అంటున్నారు. "అనెంప్లాయ్మెంట్ రేటు తగ్గుదల గురించి ఇప్పుడే అంచనాకు రావడం తొందరపాటు అవుతుంది. గత వారంలో వర్షాలు మొదలవడంతో మార్కెట్లు కొద్దిగా పుంజుకున్నాయి. రుతుపవనాల వల్ల పట్టణ లేబర్ మార్కెట్‌కు పెద్దగా ఒరిగేదీ ఏమీ ఉండదు కానీ గ్రామాల్లో సాగు హడావుడి మొదలవుతుంది. దీనివల్ల చాలా మంది కూలిపని దొరుకుతుంది"అని ఢిల్లీ యూనివర్సిటీలో ఎకనమిక్స్ ప్రొఫెసర్ అరుప్ మిత్రా అన్నారు. ఫార్మల్ సెక్టార్లో సాధారణ లేదా పర్మనెంట్ కార్మికులకు సెకండ్ వేవ్లో పెద్దగా సమస్యలు రాలేదు. కానీ ఈ సెక్టార్లోని టెంపరరీ కార్మికులు ఉపాధికి దూరమయ్యారు. "ఈ వర్గాల కార్మికులు సొంతూళ్లకు తిరిగి వెళ్లారు లేదా మంచి అవకాశాలు లేకపోవడం వల్ల కార్మిక మార్కెట్‌కు దూరమయ్యారు. అందుకే అనెంప్లాయ్మెంట్ రేటు తగ్గినట్టు కనిపిస్తోంది "అని మిత్రా వివరించారు. ఫార్మల్ సెక్టార్ కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని, మాన్యుఫాక్చరింగ్ సెక్టార్, మార్కెట్ డిమాండ్, ఎకానమీ మామూలుస్థాయికి వస్తేనే ఫలితాలు కనిపిస్తాయని స్పష్టం చేశారు. "ఎకానమీ ఇంకా కష్టపడుతోంది. కస్టమర్ల సెంటిమెంట్ ఇప్పటికీ బలంగా లేదు. ఫార్మల్ సెక్టార్ రికవరీకి ఈ రెండూ చాలా ముఖ్యం" అని చెప్పారు.

# వీర విధేయులకు పెద్ద పీట

కడప, జూన్ 17, :సుదీర్ఘ నిరీక్షణ కూడా ఒక్కోసారి అద్భుతమైన వరాలను ఇస్తుంది. ఆదరించేవారు ఉండాలి కానీ కడపటి పంక్తి అయినా విందు భోజనమే దొరుకుతుంది. ఇపుడు వైసీపీలో దురదృష్టవంతులు అంటూ అంతా సెటైర్లు వేసిన వారి జాతకాన్ని ఒక్కసారి గిర్రున న తిప్పే పనిలో జగన్ ఉన్నారుట. వారికి కూడా మంచి అవకాశాలు ఇచ్చి తానున్నాను అనిపించుకుంటారుట. వైసీపీకి ఇపుడు చేతినిండా పదవులు ఉన్నాయి. అలాగే ఆశావహులు కూడా పెద్ద ఎత్తున ఉన్నారు. కానీ జగన్ దగ్గర ఉన్న లిస్ట్ లోని వారికే బెర్తులు ఖాయమని అంటున్నారు. ఆయన ఎమ్మెల్యే అవుదామనుకున్నారు. దాని కోసం ఇల్లూ ఒళ్ళూ గుల్ల చేసుకుని పన్నెండేళ్ల పాటు సుదీర్ఘ పోరాటమే చేశారు. కానీ అది అందని పండే అయింది. ఇక విశాఖ మేయర్ ఖాయమనుకున్న వేళ అది కూడా చివరి నిముషంలో జారిపోయింది. మొత్తానికి పార్టీని జగన్ని నమ్ముకుని పనిచేసుకుంటూ వస్తున్న విశాఖ నగర వైసీపీ ప్రెసిడెంట్ వంశీక్రిష్ణ యాదవ్ కి జగన్ అభయం ఇచ్చారు. నీకు నేనున్నాను అంటూ గట్టి భరోసావే ఇచ్చారు. ఇపుడు ఇచ్చిన మాట ప్రకారం వంశీకి ఎమ్మెల్సీ పదవి కంఫర్మ్ చేశారు అంటున్నారు. ఆలస్యం అయినా కూడా ఆరేళ్ళ పాటు హాయిగా పెద్దల సభలో కొలువుతీరే చక్కని పదవి వంశీకి దక్కుతోందని ఆయన అనుచరులు సంబరాలే చేసుకుంటున్నారు. ఇక గుంటూరు జిల్లాలో ఉన్న మరో ఇద్దరు నేతల కథ కూడా సుఖాంతం అవుతోంది అంటున్నారు. వారిలో ఒకరు లేళ్ళ అప్పిరెడ్డి. ఆయన పార్టీ కోసమే పనిచేస్తూ పదవి అన్న ఊసు కూడా తెలియకుండా కాలాన్ని కొలుస్తున్నారు. ఆయన జగన్ కి వీర విధేయుడుగా ఉన్నారు. అలాగే చిలకలూరిపేట నుంచి 2014 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన మర్రి రాజశేఖర్ కి 2019 ఎన్నికల వేళ ఎమ్మెల్సీ ఇస్తామని జగన్ చెప్పారు. అలాగే మంత్రిని చేస్తామని కూడా హామీ ఇచ్చారు. ఇపుడు ఆయనకు కూడా మంచి రోజులు వచ్చేశాయట. ఈ ఇద్దరూ కూడా ఎమ్మెల్సీలు అవడం ఖాయమే అని వైసీపీ వర్గాలు చెబుతున్నారు. తనను నమ్మి వెంట నడచిన వారికి ఎప్పటికీ అన్యాయం జరగదు అన్నదే జగన్ ఇచ్చే సందేశం అంటున్నారు. ఒక రోజు అటూ ఇటూ అయినా పదవి మాత్రం ఖాయమని కూడా చెబుతున్నారు. తాను అందరినీ పట్టించుకుంటానని టైమ్ వచ్చినపుడు తానే వారికి పదవులు ఇస్తానని జగన్ చెబుతున్నారు. పెద్దల సభలో లోకల్ బాడీ కోటాలో 11, గవర్నర్ కోటాలో నాలుగు, ఎమ్మెల్యేల కోటాలో మూడు పదవులు తొందరలో ఖాళీ అవుతున్నాయి. ఈసారి ఇచ్చే పదవులు అన్నీ కూడా పార్టీలో మొదటి నుంచి ఉన్న వారికీ, వీర విధేయులకే కేటాయించాలి అన్నది జగన్ ఆలోచనగా చెబుతున్నారు. దాంతో ఏళ్ళ కొద్దీ బ్యాడ్ లక్ ని నెత్తిన మోస్తున్న చాలా మంది వైసీపీ నేతలకు ఈ తడవ రాజయోగం పట్టనుంది అంటున్నారు.

## సేవా కార్యక్రమాలతో దూసుకెళుతున్న వాసుపల్లి

విశాఖపట్టణం, జూన్ 17, :విశాఖ సౌత్ నుంచి రెండు సార్లు టీడీపీ తరఫున గెలిచి ఇపుడు వైసీపీకి మద్దతు ప్రకటించిన వాసుపల్లి గణేష్ కుమార్ తన స్టైల్ ఎపుడూ సెపరేటే అంటారు. ఆయన ముందు డిఫెన్స్ లో పనిచేశారు. ఆ మీదట స్వచ్చంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. ఇక 2009లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. మొత్తానికి ఆయనలో సేవాభావం మాత్రం అలాగే ఉంది. అందుకే మిగిలిన ఎమ్మెల్యేల కంటే కూడా ఆయన డిఫరెంట్ అని ఎపుడూ అనిపించుకుంటున్నారు. ఇక ఏ పార్టీలో ఉన్నా కూడా తన ఐడెంటిటీని కోల్పోని వాసుపల్లి గణేష్ కుమార్ తాజాగా చేసిన పనికి క్యాడర్ ఫిదా అవుతోందిట. తన నియోజకవర్గంలో ఉన్న 14 వార్డులలోని ముఖ్యమైన క్యాడర్ ని గుర్తించి వారికి పెద్ద ఎత్తున ఆర్థిక సాయం చేయడం ద్వారా వాసుపల్లి గణేష్ కుమార్ తాజాగా వార్తల్లోకి ఎక్కారు. ప్రతీ వార్డులో ఇరవై మంది దాకా ముఖ్య కార్యకర్తలను ఎంపిక చేసి ఒక్కొక్కరికీ అయిదు వేల రూపాయల దాకా ఎమ్మెల్యే ఆర్థిక సాయం చేశారు. కరోనా వేళ వారంతా ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకుని మరీ ఇలా 14 లక్షల రూపాయలను తన సొంత డబ్బు నుంచి బయటకు తీసి ఆదుకోవడం అంటే విశేషమే మరి. ఇక ఎమ్మెల్యే తన నియోజకవర్గం వరకూ ప్రభుత్వంతో సంబంధం లేకుండా ప్రజలకు ఉపయోగకరమైన సేవా కార్యక్రమాలను చేస్తూ వస్తున్నారు. కరోనా దెబ్బకు ఇంట్లో ఆకలితో పోరాటం చేస్తున్న వారికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నిత్యావసరాలను ఇచ్చి ఆదుకుంటున్నారు. అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల విషయంలో కూడా ఆయన మంచి అవగాహనతో ఏ ఒక్కరూ పక్కకూ పోకుండా లబ్ది కలిగించే ఏర్పాట్లు చేస్తున్నారు. రంచనుగా తన పార్టీ ఆఫీసులో ప్రజలను కలవడం, అలాగే క్యాడర్ కి ఎల్లపుడూ అందుబాటులో ఉండడం ద్వారా వాసుపల్లి దూసుకుపోతున్నాడు అనే చెప్పాలి. హ్యాట్రిక్ విజయం కోసం చూస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ ని ఢీ కొట్టడం కష్టమేనని ఇతర పార్టీలు ఇప్పటికే ఒక అభిప్రాయానికి వచ్చేశాయి.

# మామతో రాయబేరాలు

కర్నూలు, జూన్ 17, :తెలుగుదేశం పార్టీ నేత భూమా అఖిలప్రియ తిరిగి వైసీపీలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారా? తెలుగుదేశం పార్టీలో ఇమడలేక పోతున్నారా? అంటే అవుననే అంటున్నారు. భూమా అఖిలప్రియ త్వరలోనే వైసీపీలో చేరతారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. అయితే వైసీపీ నుంచి తమకు టిక్కెట్లపై స్పష్టమైన హామీ వస్తేనే చేరాలని భూమా అఖిలప్రియ భావిస్తున్నారు. ఈమేరకు పార్టీ పెద్దలతో మంతనాలను కూడా ప్రారంభించినట్లు ప్రచారం జరుగుతోంది. నిజానికి భూమా అఖిలప్రియ వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వారే. 2014 ఎన్నికల్లో తల్లి మరణంతో జరిగిన ఉప ఎన్నికల్లో భూమా అఖిలప్రియ విజయం సాధించారు. అయితే తండ్రి భూమా నాగిరెడ్డితో పాటు ఆమె కూడా టీడీపీలోకి వెళ్లారు. మేనమామ ఎస్వీ మోహన్ రెడ్డి సయితం టీడీపీలోకి తమ వెంట వచ్చారు. అయితే భూమా నాగిరెడ్డి మరణం తర్వాత భూమా అఖిలప్రియ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారురాజకీయ ఇబ్బందులు మాత్రమే కాకుండా ఆర్థికపరమైన ఇబ్బందులు కూడా భూమా అఖిలప్రియ ను చుట్టుముట్టాయి. తెలుగుదేశం పార్టీకి భవిష?యత్ ఉంటుందన్న నమ్మకం లేదు. దీంతో భూమా అఖిలప్రియ వైసీపీలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. తమ కుటుంబానికి రాజకీయంగా పట్టున్న ఆళ్లగడ్డ మాత్రమే తమకు కావాలని భూమా అఖిలప్రియ కోరుతున్నారని తెలిసింది. నంద్యాల విషయంలో రాజీపడేందుకు కూడా ఆమె సిద్ధమయ్యారు. ఈ మేరకు భూమా అఖిలప్రియ మామ ఎస్వీ మోహన్ రెడ్డి ఈ మేరకు మంతనాలు జరుపుతున్నారని తెలుస్తోంది. ఎస్వీ మోహన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందే వైసీపీలోకి తిరిగి వచ్చారు. ఆయన ప్రస్తుతం పార్టీలో కంఫర్ట్ గానే ఉన్నారు. తన సోదరి పిల్లలు రాజకీయంగా ఇబ్బందులు పడుతుండటంతో వారిని వైసీపీలోకి తీసుకురావాలని ఎస్వీ మోహన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారట. మొత్తం మీద భూమా అఖిలప్రియ షరతులకు వైసీపీ అంగీకరిస్తుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

## నాన్ సర్జికల్ లైపోసక్షన్‌తో నాజుకైన శరీరాకృతి



అందంగా కనివించాలని అందరికీ ఉంటుంది. వయసు పైబడటం మూలంగా వచ్చే లక్షణాలను కప్పిపుచ్చుకోవాలనే ఆరాటమూ ఉంటుంది. కానీ మారిన జీవనవిధానం వల్ల శరీరాకృతి దెబ్బతింటోంది. స్థూలకాయం వచ్చిపడుతోంది. అయితే శరీరాకృతిని కాపాడుకోవడానికి, అందంగా తీర్చిదిద్దుకోవడానికి నాన్ సర్జికల్ లైపోసక్షన్ చక్కగా ఉపయోగపడుతుందని అంటున్నారు డాక్టర్ జి. కిషోర్‌రెడ్డి. అందాలను ఇనుమడింపచేయడానికి అందుబాటులో ఉన్న కాస్మెటిక్ చికిత్సలలో ఇప్పుడు అల్ట్రాసోనిక్ లైపోసక్షన్ తాజాగా వచ్చిన అధునాతన చికిత్స. అల్ట్రాసౌండ్ విధానంలో సర్జరీ లేకుండా కొవ్వును కరిగించడం ఈ చికిత్స ప్రత్యేకత. శరీరాకృతి అందంగా కనపడేందుకు ఇటీవలి వరకు సర్జరీ ఒక్కటే మార్గమని భావించేవారు. అయితే సర్జరీ అవసరం లేకుండా శరీరంలోని కొవ్వును కరిగించడం అల్ట్రాసౌండ్ లైపోసక్షన్‌తో ఇప్పుడు చాలా సులభం. శరీరంలో చేరిన అదనపు బరువును తొలగించడం, కొవ్వు కారణంగా ముడతలు పడిన చర్మాన్ని సరిచేయడం ఇక ఎంత మాత్రం కష్టం కాదు. శరీరంలోని ఒక నిర్దిష్టమైన భాగంలో కొవ్వును కరిగించడం ఈ విధానం ప్రత్యేకత. ఏ భాగంలో కొవ్వును కరిగించాలో ఆ భాగంలో మాత్రమే అల్ట్రాసౌండ్ తరంగాలను పంపించి కొవ్వును కరిగిస్తారు. శరీరంపై ఎటువంటి గాటు లేకుండా, నొప్పి అనేది లేకుండా ఈ చికిత్స జరుగుతుంది. ఈ చికిత్స వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. ఈ చికిత్సతో ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

చికిత్సా విధానం

శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కణాలను కరిగించి, శరీరాకృతిని అందంగా తీర్చిదిద్దడానికి అల్ట్రాసౌండ్ తరంగాలను శరీరంలోకి పంపిస్తాము. శరీరంలో కొవ్వు ఎక్కువగా పేరుకునే నడుము, పిరుదులు, తొడలు, పొట్ట తదితర ప్రాంతాలలోనుంచి కొవ్వును కరిగించడం జరుగుతుంది. అల్ట్రాసౌండ్ ద్వారా శరీరంలోని కొవ్వు శాశ్వతంగా తొలగిపోతుంది. ఒకసారి తొలగించిన కొవ్వు కణాలు మళ్లీ ఏర్పడే అవకాశం లేదు. రక్త నాళాలు, నరాలకు సంబంధించిన కణజాలానికి ఎటువంటి హాని జరగకుండా అల్ట్రాసౌండ్ తరంగాల ద్వారా చర్మంలోపల ఉండే కొవ్వు కణాలను విచ్ఛిన్నం చేయడం జరుగుతుంది. ఒకసారి తొలగించిన కొవ్వు కణాలు మళ్లీ జీవం పోసుకోలేవు. దీని వల్ల ఇవి శాశ్వతంగా తొలగిపోయినట్లే.

కరిగిన కొవ్వు ఏమవుతుంది?

అల్ట్రాసోనిక్ లైపోసక్షన్‌తో కరిగిన కొవ్వు లింఫాటిక్ సిస్టమ్ ద్వారా కాలేయంలో మెటబాలిజం జరిగి గ్లూకోజ్‌గా తయారవుతుంది. ఇలా తయారైన గ్లూకోజ్ నుంచి మనశరీరం మన రోజువారి పనులకు , వ్యాయామం కొరకు అవసరమైన శక్తిని వినియోగించుకోవడం జరుగుతుంది. ఒకవేళ మనం సరైన వ్యాయామం చేయకపోతే గ్లూకోజ్ కొవ్వులా మారి వివిధ శరీర భాగాల్లో పేరుకుపోవడం జరుగుతుంది.

చికిత్సా కాలం ఎంత?

చికిత్సాకాలం 6 నుంచి 18 సెషన్లు ఉంటుంది. వారానికి రెండు సెషన్ల చొప్పున మూడు నుంచి 18 వారాలలో చికిత్స పూర్తవుతుంది. అయితే శరీరాకృతిని అందంగా మలచుకోవడం అన్నది రోగి చేతుల్లో కూడా ఉంటుంది. శరీరంలో నుంచి కొవ్వు తొలగిపోయిన తర్వాత రోగి బరువు తగ్గిపోతాడు. ఆహారపు అలవాట్లను మార్చుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామాలను చేయడం వంటి క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకుంటే శరీరం అందంగా మారడం చాలా సులభం.

ప్రయోజనాలుజి

నాన్ సర్జికల్ లైపోసక్షన్ శరీరంపై ఎటువంటి గాట్లు లేకుండా, సర్జరీ లేకుండా, నొప్పి లేకుండా కొవ్వును కరిగించే చికిత్సా విధానం. నొప్పి ఉండదు. అనస్థీషియా అవసరం లేదు. మామూలుగా సర్జరీతో కూడిన లైపోసక్షన్ చేసుకున్న వారు సాధారణ స్థితికి రావడానికి వారం, పదిరోజులు పడుతుంది. కాని, నాన్ సర్జికల్ విధానంలో ఎటువంటి విశ్రాంతి అవసరం లేదు. వెంటనే తమ విధులకు హాజరుకావచ్చు. ఇన్‌ఫెక్షన్‌లు వచ్చే ఆస్కారమే లేదు. శరీరంపైన దద్దుర్లు, చర్మం కందిపోవడం వంటివేవీ ఉండవు. చికిత్స కోసం ప్రతి సెషన్ 60 నుంచి 180 నిమిషాలపాటు ఉంటుంది. ఫలితాలు మొదటి సెషన్‌లోనే కనిపించినప్పటికీ 4 సెషన్లు పూర్తయ్యేసరికి చెప్పుకోదగ్గ శారీరక మార్పులు స్పష్టంగా కనపడతాయి. శరీరంలో ప్రతి భాగానికి కనీసం 6 నుంచి 18 సెషన్లు అవసరమవుతాయి. ఒకసారి కొవ్వు కణాలను తొలగించిన తర్వాత అవి మళ్లీ ఆ ప్రాంతంలో వచ్చే అవకాశాలు ఉండవు. చికిత్స చేసుకున్న తరువాత ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు.

## నిద్రలేమి.. జన్యులోపం!



సరిగా నిద్రపట్టడం లేదనే ఫిర్యాదులు తరచూ వింటుంటాం. కొందరు నిద్ర మాత్రలు వేసుకోవాల్సిన పరిస్థితి. మానసిక, శారీరక సమస్యల వల్ల ఈ రుగ్మత వచ్చే అవకాశం ఉంటుందని తెలుసు. అవి మాత్రమే కాదు.. జన్యులోపం వల్ల కూడా నిద్రలేమి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉంటుందని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా శాస్త్రవేత్తలు తెలిపారు. నిద్రలేమికి, మానసిక రుగ్మతలకు, మధుమేహానికి గల లింకును కూడా గుర్తించినట్లు వెల్లడించారు.

## యవ్వనపుష్టికి నేలగుమ్మడి

నేల గుమ్మడి చూర్ణాన్ని, దాని రసంలో 7 రోజుల పాటు ఉంచి, ఆ తర్వాత ఎండించాలి. ఈ చూర్ణాన్ని రోజూ రెండు స్పూన్ల చొప్పున, నెయ్యితో గానీ, తేనెతో గానీ సేవిస్తే, లైంగిక శక్తి వృద్ధి చెందుతుంది.

చూర్ణాన్ని రెండు స్పూన్ల మోతాదులో చక్కెర కలిపిన అరకప్పు పాలతో తీసుకుంటే, పసిపిల్ల తల్లులకు పాల ఉత్పత్తి పెరుగుతుంది.

పచ్చి దుంప రసంలో చక్కెర కలిపి తాగితే అల్సర్ బాధలు తగ్గుతాయి.

దుంప ముక్కలను నీటిలో ఉడికించి, స్నానం చేస్తూ ఉంటే, ఒంటి నొప్పులు తగ్గుతాయి.

పటిక పంచదార కలిపిన పాలలో 10 గ్రాముల మోతాదులో నేల గుమ్మడి చూర్ణాన్ని కలిపి సేవిస్తూ ఉంటే, శీఘ్రస్కలన సమస్య పోతుంది. మూత్రంలో మంట రావడం కూడా తగ్గిపోతుంది. శరీరానికి చలువ చేస్తుంది. క్రమం తప్పకుండా వాడుతుంటే, శుష్కించిన దేహం, బలంగా తయారవుతుంది. దేహ పుష్టి, వీర్యవృద్ధితో పాటు రక్తశుద్ధి కూడా కలుగుతుంది. అంతిమంగా ఇది ఆయువృద్ధికి బాట వేస్తుంది.

200 మి.లీ. ఆవు పాలలో 800 మి.లీ. నీటిలో 50 గ్రాముల నేలగుమ్మడి చూర్ణం కలపాలి. ఆ తరవాత పాలు మాత్రమే మిగిలేదాకా మరిగించాలి. అందులో తగినంత పటిక పంచదార కలిపి రోజూ తాగుతూ ఉంటే, స్త్రీల రుతుచక్రం క్రమబద్ధమవుతుంది. ఈ సేవనం వల్ల శరీర ఉష్ణోగ్రత్త తగ్గడంతో శరీర సౌందర్యం కూడా ఇనుమడిస్తుంది.

# సన్నగా నాజూగ్గా....

అందమైన రూపం ఉండాలని కోరుకోని వారు ఎవ రుంటారు. సన్నగా నాజూగ్గా ఉండాలనే తాపత్రయం ప్రస్తుతం లింగ, వయో బేధాలకు అతీతంగా సమాజంలో పెరిగి పోతోంది. ఫిట్‌నెస్ సెంటర్లకు వెళ్లే వారి కన్నా ఇంటిలోనే వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేసుకుని రోజు వారీ కసరత్తులు చేసేవారు నగరంలో దర్శన మిస్తున్నారు. నగ ర వ్యాప్తంగా ఉన్న నడక దారులు కిక్కిరిసిపోతున్నాయి. నడక వలన ప్రయోజనాలపై లండన్ లోని ఫిట్‌నెస్ రీసెర్చి సెంటర్ చేసిన తాజా పరిశోదనలు ఆసక్తికరమైన ఫలి తాలు వెల్లడించింది. బరువు తగ్గడంలో నడకను మించిన వ్యాయామం లేదని తేల్చింది. నగరంలో వ్యాయామ సాధనాల అమ్మకాల జోరు అదే విషయాన్ని స్పష్టం చేస్తోందనేది మార్కెట్ నిపుణుల మాట. కాళ్లకు పనిచెప్పే పరికరాలకే డిమాండ్ ఉంటోంది. వ్యాయామా లు వాటి ఫలితాల పై నిపుణుల సూచనలు, సలహా లతో 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న కథనం మీకోసం..

రూ. కోట్ల సంపద ఉన్నా చూడ చక్కని శరీరా కృతి లేనిదే ఎవరూ మన వంక చూడరు. ఉద యం, సాయంత్రం వేళల్లో వ్యాయామశాలలు, ఆట స్థలాల్లో దర్శనమిస్తున్నారు. మారుతున్న కాలమాన పరిస్థితుల్లో ఇళ్లలోనే అత్యాధునిక వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ట్రెడ్‌మిల్, స్టాండింగ్ సైకిల్ వంటి వ్యాయామ సాధనాలు నివాసాల్లోనే కొలువు దీరుతున్నాయి. నగరం, జిల్లా లో ఏటా రూ.10 కోట్లు విలువ చేసే వ్యాయామ సాధనాలు అమ్ముడవ తున్నాయని మార్కెట్ నిపు ణులు పేర్కొంటున్నారు. వయస్సుతో పనిలేకుండా గుండె జబ్బులు, రక్తపోటు, మధు మేహం వంటి జీవనశైలి వ్యాధులు విజృంభిస్తున్న తరుణంలో వ్యాయామాలపై కొంత సమయం వెచ్చిస్తున్నారు. కాళ్లకే ఎక్కువ శ్రమ కల్గించడం ద్వారా సన్న బడ వచ్చనే భావన బలీయంగా సమాజంలో నాటుకు పోవడంతో ఈ తరహా వ్యాయామ సాధనాలకు ప్రా చుర్యం వచ్చిందని నిపు ణుల అంచనా. ఈ క్రమం లో అసలు కాళ్లకు కలిగే శ్రమతో మిగతా శరీర బ రువు తగ్గుతుందా అంటే ముమ్మాటికీ అదే నిజ మంటున్నారు ఫిట్‌నెస్ నిపుణులు.

నడక ఎలా అంటే..

రోజూ నడక సాధన చేసే వారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి రోజూ సూర్యోద యానికి ముందే నడక ప్రారంభించి కనీసం 45 నిమిషాలు కొనసాగిం చాలి. రోజురోజుకు నడకలో వేగం పెరిగేలా చూసుకుంటే బరువు త్వరగా తగ్గుతుందని పేర్కొంటున్నారు. శరీరం ఉండాల్సిన బరువు కంటే ఇరవై కిలోలు ఎక్కువగా ఉన్న వారు నడక ద్వారా బరువు తగ్గే ప్రయత్నం చేయ డం వలన కీళ్ల సంబంధిత సమస్య లను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరి స్తున్నారు. కీళ్లపై భారం పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నా రు. ముందు నుంచి బరువు పెరగ కుండా అవగాహనతో కూడిన వ్యా యామం చేయడం ఉత్తమమని వైద్యు లు అంటున్నారు.

ఆడుతున్నా ఎందుకు తగ్గరంటే...

వ్యాయామ సాధనలో భాగంగా కొంత మంది ఇండోర్ గేమ్స్ ఆడుతూ ఉంటారు. శరీర బరువు మాత్రం అదుపులోకి రాదని వారు ఆందోళన చెందుతారు ఈ అంశాన్ని పరిగణనలోకి తీసు కుని కొంత మంది చేసిన పరిశోధనలో పలు వాస్తవాలు వెలుగు చూశాయి. రోజూ ఆట కు వెళు తున్నా తగిన కదలికలు లేకుం డా ఆట కొనసాగించడం ఒక కారణంగా తేలింది. ఇం డోర్‌లో ఎలాంటి వ్యాయామం చేయ క పోయినా చెమటలు పట్ట డం సహజం. దీంతో ఆట తర్వాత ఆపే యడం బరువు తగ్గకపోవడానికి కారణమై కూర్చుంది.

కాళ్లు కదిలితేనే..

శరీరంలో అతిపెద్ద కండరాలు ఎముక, తొడ భాగంలోనే ఉన్నాయి. కాళ్లకు పనిచెబితే అధి క కొవ్వు కరుగుతుందని ఆరోగ్య నిపుణులు ఉదయపు సమయంలో నడవాలని సూచిస్తున్నారు. ఇతర వ్యాయామాలు ఎలా ఉన్నా నడక, జాగింగ్, సైక్లింగ్, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, బాల్ గేమ్స్ అంశాల్లో వ్యాయామ సాధన చేసే వారిలో శరీర బరువు త్వరగా నియంత్రణలోకి వస్తోందని తాజా అధ్యయనాలు నిరూపించాయి.

ఆహారంపై అదుపు తప్పనిసరి

వ్యాయామం చేసేవారు ఉత్సా హంగా ఉంటారని పరిశోధనలు తేల్చడంతో పాటు సాధారణంగా అనుభవంలోకి వచ్చే వాస్తవం. మెదడులో ఉండే పిట్యూటరీ గ్రంధి విడుదల చేసే ఎండార్ఫిన్ అనే హార్మోన్ వ్యాయామం చేసే సమ యంలో ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. అవసరానికి మించి ఆహారం తీసుకుంటారు. వ్యాయామం చేస్తున్నాం బరువు తగ్గడం లేదనే వారు తీసుకునే ఆహారంపై అదుపు సాధించాలని వైద్యులు సూచిస్తున్నారు.




# ఒబెసిటీకి గుడ్‌బై

: పిల్లాడు బొద్దుగా ఉన్నాడని ముద్దు చేస్తుంటారు. కానీ పెరిగి పెద్దయ్యాక ఆ స్థూలకాయమే అనేక అనర్థాలకు దారితీస్తుంది. స్థూలకాయం మూలంగానే రకరకాల వ్యాధులు వచ్చిపడుతున్నాయి. అయితే ఆయుర్వేద చికిత్సలతో అధిక బరువును తగ్గించుకుని ఆరోగ్యవంత మైన జీవనం గడపవచ్చని అంటున్నారు డాక్టర్ మనోహర్.

ఈ మధ్యకాలంలో స్థూలకాయం ఒక ప్రధాన సమస్యగా మారింది. చిన్న పిల్లల్లో సైతం ఈ సమస్య కనిపిస్తోంది. ప్రతీ పదిమందిలో ముగ్గురు స్థూలకాయంతో బాధపడుతున్నారు. ఈ సమస్యను ఆయుర్వేదంలో స్థౌల్యం అంటారు. స్థూలకాయం ఒక వ్యాధి కాకున్నా అనేక వ్యాధులకు కారణమవుతుంది.

కారణాలు

ఆహారం అధికంగా తీసుకోవడం
జంక్ ఫుడ్ తినడం
శారీరక శ్రమ లేకపోవడం
మానసిక ఒత్తిడి ఉండటం
స్త్రీలలో హార్మోన్ సమతుల్యత దెబ్బతినడం
హైపోథైరాయిడిజం
కొన్ని రకాల మందులు ఎక్కువగా తీసుకోవడం
వంశపారంపర్యంగా స్థూలకాయం రావడానికి కూడా అవకాశం ఉంటుంది.

కాంప్లికేషన్స్

స్థూలకాయాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరగడంతో పాటు గుండె సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది.
డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువే.
స్థూలకాయం వల్ల ఆర్థరైటిస్, శ్వాస సంబంధ సమస్యలు రావచ్చు.

నిర్ధారణజి

ఒక వ్యక్తి స్థూలకాయంతో బాధపడుతున్నాడని నిర్ధారించడానికి బాడీమాసఇండెక్స్(బీఎమ్ఐ)ఉపయోగపడుతుంది.

బీఎమ్ఐ౼ బరువు కేజీలలో / ఎత్తు మీటర్లలో



బీఎమ్ఐ సూచి – పురుషుల్లో 17 నుంచి 27 స్త్రీలలో 17 నుంచి 25 ఉంటే సాధారణం అని చెప్పుకోవచ్చు.
బీఎమ్ఐ 27 నుంచి 32 ఉంటే అధిక బరువు ఉన్నట్లుగా భావించాలి.
32 కన్నా ఎక్కువ ఉంటే స్థూలకాయులుగా నిర్ధారించుకోవాలి.

చికిత్సజి

స్థూలకాయం సమస్యను ఆయుర్వేదంలో మేదోరోగంగా పరిగణించడం జరిగింది. దీనికి శోదన, శమన అని రెండు రకాల చికిత్సలు అద్భుతంగా ఉపయోగపడతాయి. శోధన చికత్సలో కషాయవస్తి ప్రధాన చికిత్స అని చెప్పవచ్చు. దీనితో పాటు ఉద్వర్తనం, స్వేదనం లాంటి చికిత్సలు ఉపయోగకరంగా ఉంటాయి. శమన చికిత్సలో నాలుగవ ధాతువైన మేధోదాతువును కరిగించుటకు కొన్ని ప్రత్యేకమైన ఔషధాలు సూచించడం జరుగుతుంది. అలాగే ప్రతి వ్యక్తి కూడా అవసరమైన మేరకు శారీరక వ్యాయామం చేయడం, జీర్ణశక్తిని అనుసరించి ఆహారం తీసుకోవడం వల్ల స్థూలకాయం రాకుండా కాపాడుకోవచ్చు.

# నిలబడితే లావు తగ్గుతారట!



కూర్చుంటాం. కానీ నిలబడ్డం కూడా శరీరానికి మంచిదట. రోజూ కొద్దిసేపు నిలబడితే బరువు తగ్గుతామట. ఆశ్చర్యంగా ఉందా? ఇటీవల శాస్త్రవేత్తలు చేసిన ఒక పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. రోజులో కనీసం పావు భాగం సేపు నిలబడితే బరువు తగ్గుతారని సదరు పరిశోధకులు చెబుతున్నారు. కూపర్ ఇన్‌స్టిట్యూట్, ది యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, యూనివర్సిటీ ఆఫ్ జార్జియా సైంటిస్టులతో కలిసి అమెరికన్ కేన్సర్ సొసైటీ శాస్త్రవేత్తలు ఈ పరిశోధన చేశారు. ఎక్కువ సేపు నిలబడితే ఎక్కువ ఆరోగ్య ఫలితాలు వస్తాయా లేదా అనే విషయం ఇంకా తేలాల్సి ఉంది. తమ స్టడీలో శాస్త్రవేత్తలు స్త్రీ, పురుషులను పరిశీలించారు. పురుషుల విషయానికొస్తే రోజులో పావు భాగంసేపు నిలబడ్డం వల్ల ఊబకాయం బారినపడే అవకాశాలు 32 శాతం తక్కువగా ఉందని తేలింది. రోజులో సగం సేపు నిల్చునే వారిలో ఊబకాయం రిస్కు 59 శాతం తగ్గింది. అయితే రోజులో మూడొంతులసేపు నిలుచున్న వారిలో ఊబకాయం రిస్కు తగ్గిన దాఖలాలు లేవు. ఆడవాళ్ల విషయానికి వస్తే రోజులో పావు, అర, మూడొంతుల భాగం నిలబడ్డం వల్ల ఊబకాయం రిస్కు పొట్ట భాగంలో 35, 47, 57 మేర తగ్గింది. అయితే పురుషుల్లోగాని, స్త్రీలలో గాని నిలబడడానికి, మెటబాలిక్ సిండ్రోమ్‌కు ఎలాంటి సంబంధం లేదని స్టడీలో తేలింది. వ్యాయామాలు చేసే పురుషుల్లో పావు లేదా అర రోజు నిలుచోవడం వల్ల పొట్ట భాగంలో లావు 57 శాతం తగ్గింది. వ్యాయామాలు నియమంగా చేస్తూ రోజులో ముప్పావు భాగం నిలబడిన మగవారిలో పొట్ట భాగంలోని లావు 64 శాతం తగ్గింది. అయితే తక్కువ సేపు నిలుచోవడం వల్ల లావు పెరుగుతామా లేదా అనేది ఇంకా తేలాల్సి ఉంది. కానీ, గతంలో చేసిన కొన్ని పరిశోధనల్లో ఎక్కువసేపు నిలబడ్డం వల్ల వెరికోస్ వెయిన్స్ రిస్కు బారిన పడతామని వెల్లడైంది. అందుకే ఎక్కువ సేపు నిలబడ్డం వల్ల ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలేమైనా ఉన్నాయా లేదో తేలడానికి ఇంకా విస్తృతస్థాయిలో పరిశోధనలు జరగాల్సి ఉందని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు.

## నీళ్లు తాగండి...స్లిమ్‌గా ఉండండి...



లావుగా ఉన్నవాళ్లు శరీర బరువు తగ్గాలని ఉబలాటపడుతుంటారు. అందుకోసం నిత్యం వ్యాయామాలు చేస్తుంటారు. డైట్ పాటిస్తుంటారు. ఇదంతా బాగానే ఉంది. కానీ వీటితోపాటు వీళ్లు నీళ్లు కూడా తాగితే మంచిది. అదేమిటని ఆశ్చర్యపోతున్నారా? అవును మంచినీళ్లు బాగా తాగితే స్లిమ్‌గా తయారవుతారట. శరీరం బరువు తగ్గుతుందిట. ఆ విశేషాలేమిటో తెలుసుకుందామా...

రోజులో మనం ఎన్ని నీళ్లు తాగుతున్నామన్న దానిపై మన ఆరోగ్యం ఆధారపడి ఉంది. నీళ్లు ఎక్కువగా తాగితే మన శరీరం బాగా పనిచేస్తుంది. జీవక్రియ బాగా జరుగుతుంది. అలాకాకుండా తక్కువ నీళ్లు తాగితే శరీరంలో రసాయన క్రియలు కూడా సరిగా జరగవు. ఇదంతా ఒక ఎత్తయితే, ఎక్కువ నీళ్లు తాగడం వల్ల శరీర బరువు కూడా తగ్గుతుంది. బాగా ఆకలివేసినపుడు కాలరీలు బాగా ఉన్న ఫుడ్‌ని ఎక్కువగా తినేస్తాం. ఇలాంటి సమయాల్లో ముందుగా ఒక గ్లాసుడు మంచినీళ్లు తాగామనుకోండి ఎక్కువ ఆహారం కడుపులోకి పోదు. అందుకే ఏదైనా తినే ముందు నీళ్లు బాగా తాగితే తిండి ఎక్కువ తినం. అందుకే నీళ్లు తాగడం ద్వారా తినే ఆహారాన్ని తగ్గించుకోవచ్చు. దీంతో శరీరంలోకి ఎక్స్‌ట్రా కాలరీలు శరీరం లోపలికి వెళ్లవు. అలాగే అన్నం తినే ముందు కూడా గ్లాసుడు మంచినీళ్లు తాగితే తక్కువ ఆహారం మాత్రమే తింటాం. శరీరం లావు కాదు. నీళ్లు ఎక్కువ తాగుతూ.... రోజులో నాలుగుసార్లు కొద్ది కొద్దిగా ఫుడ్ తినడం వల్ల శరీర బరువు పెరగకుండా అదుపులో ఉంటుంది. శాస్త్రవేత్తలు చేసిన ఒక స్టడీలో ఆహారం తినడానికి ముందు మంచినీళ్లు తాగిన వాళ్లు తాము తినే ఆహారంలో 75 క్యాలరీలను తగ్గించుకోగలిగారట. ఈ లెక్కన సంవత్సరానికి 27,375 కాలరీలు తక్కువ తినడం వల్ల నాలుగు కిలోల వరకూ శరీర బరువు తగ్గారు. అంటే ఎలాంటి శారీరక కష్టం లేకుండా కేవలం నీళ్లు తాగడం ద్వారా తమ శరీర బరువును వీళ్లు తగ్గించుకున్నారు. తిన్న ఆహారం సరిగా అరగకపోయినా కూడా బరువు పెరుగుతారు. మంచినీళ్లు బాగా తాగితే తిండి బాగా జీర్ణమవుతుంది. నీరు ఎక్కువ తాగడం వల్ల కిడ్నీలు కూడా బాగా పనిచేస్తాయి. జీర్ణక్రియ సులభంగా జరుగుతుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడవు. మలబద్ధకంలాంటి సమస్యలు తలెత్తవు.

లావు తగ్గడానికి నీళ్లు కీలకంగా వ్యవహరిస్తాయని పలు అధ్యయనాల్లో కూడా తేలింది. ఒక స్టడీలో అధికబరువుతో బాధపడుతున్నవాళ్లు, మధ్యవయసులో ఉండి లావుతో బాధపడుతున్న మొత్తం 48 మందిని శాస్త్రవేత్తలు పరిశీలించారు. వీరందరికీ తక్కువ కాలరీలున్న ఆహారాన్ని పెట్టారు. కొందరి చేత మటుకు అన్నం తినేముందు 500ఎంఎల్ నీళ్లు తాగించారు. మూడు నెలల తర్వాత వీరందరినీ పరిశీలిస్తే అన్నం తినేముందు నీళ్లు తాగని వారికంటే నీళ్లు తాగిన వాళ్లు రెండు కిలోల బరువు తగ్గారని వెల్లడైంది. ఇంకొక స్టడీలో వయసుతోపాటు బరువు పెరిగిన వారిపై నాలుగేళ్లు అధ్యయనం చేశారు. దీంట్లో నీరు ఎక్కువగా తాగేవారు, కూల్‌డ్రింకులకు బదులు నీళ్లను మాత్రమే తాగిన వారు తక్కువ బరువుతో ఉన్నట్టు వెల్లడైంది. ఇంతకూ చెప్పేదేమిటంటే బరువు తగ్గడానికి డైట్ పాటిస్తున్న వాళ్లు ఫ్లూయిడ్స్ విషయంలో కూడా జాగ్రత్త వహించాలి. నీళ్లను బాగా తాగాలి. సుగర్, యాడిటివ్స్ లేని ఫ్రూట్ జ్యూసులను తీసుకోవాలి. ఫ్రూట్ జ్యూసుల్లో పోషకవిలువలు ఉన్నట్టే వెజిటబుల్ జ్యూసుల్లో కూడా ఉంటాయి కాబట్టి వెజిటబుల్ జ్యూసును కూడా నిత్యం తీసుకోవాలి. వీటిల్లో కాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. మీగడలేని పాలు లేదా తక్కువ ఫ్యాట్ ఉన్న పాలను తీసుకోవాలి. వీటిల్లో కాలరీలు తక్కువ ఉండి కాల్షియం ఎక్కువగా ఉంటుంది. బ్లాక్ కాఫీ, గ్రీన్ టీ రెండూ కూడా మంచివే. వీటిల్లో యాంటాక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కాలరీలు ఉండవు. కార్బొనేటెడ్ డ్రింక్స్‌కు కూడా ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఎందుకంటే వీటిల్లో కాలరీలు అధికంగా ఉంటాయి, పోషకవిలువలు మాత్రం ఉండవు. అలాగే ఎనర్జీ డ్రింకులకు కూడా దూరంగా ఉండాలి. వీటిల్లో కూడా కాలరీలు అధికంగా ఉంటాయి. ఆల్కహాల్ కూడా శరీరానికి మంచిది కాదు. ఇందులో కూడా కాలరీలు ఎక్కువగా ఉంటాయి. అందుకే శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు శరీర బరువును అదుపులో పెట్టడానికి రోజూ నీళ్లు బాగా తాగాలి.

## క్రేజీ హీరోయిన్ కి క్రేజీ ఆఫర్ ?

క్రేజీ హీరోయిన్ సాయి పల్లవికి ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందుకే ఆమెకు వరుస అవకాశాలు వస్తున్నాయి. తాజాగా సాయి పల్లవికి ఓ హిందీ సినిమాలో ఛాన్స్ వచ్చిందని తెలుస్తోంది. మరి ఈ టాలెంటెడ్ హీరోయిన్ పై వస్తోన్న ఈ క్రేజీ ఆఫర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది. ఇక మొదటి నుండి సాయిపల్లవి చాలా సెలెక్టెడ్ గా సినిమాలు చేస్తూ వస్తోంది. సాయి పల్లవి బాలీవుడ్ సినిమాకి ఒకే చెప్పిందని తెలుస్తోంది. మరి ఈ వార్తలో ఎంత నిజం ఉందనేది క్లారిటీ లేదు. సాయి పల్లవి స్వయంగా వెల్లడించే వరకు ఈ వార్తను అధికారికంగా ధ్రువీకరించలేం. ఇక ప్రస్తుతం సాయి పల్లవి నటించిన 'లవ్ స్టోరి', 'విరాట పర్వం' సినిమాలకు విడుదలకు రెడీగా ఉన్నారు. నానితో నటిస్తున్న 'శ్యామ్ సింగ రాయ్' సినిమా త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనుంది.



# వరలక్ష్మి.. గోల్డెన్ లెగ్..!

ఎక్కడైనా సక్సెస్ తోనే పని. ఇక సినిమా ఇండస్ట్రీ గురించి చెప్పాల్సిన పనేలేదు. విజయం వెనకాల పరుగులు పెడుతుంది. ఇక్కడ నమ్మకాలకూ కొదవ లేదు. ఇంకా చెప్పాలంటే.. నమ్మకాల మీదనే నడుస్తుంది. కొత్తగా ఇండస్ట్రీకి వచ్చిన వారిపై ఈ ప్రభావం విపరీతంగా ఉంటుంది. సినిమా హిట్ అయితే.. గోల్డెన్ లెగ్ అంటూ.. ఫ్లాప్ అయితే.. ఐరన్ లెగ్ అంటూ ముద్ర వేసేస్తారు. ఇలాంటి నమ్మకాల వల్ల చాలా మంది ఒకటీ రెండు సినిమాలతో కెరీర్ ను క్లోజ్ చేసినవాళ్లు ఎంతో మంది ఉన్నారు. కొంత మంది మాత్రం వరుస అవకాశాలను చేజిక్కిచుకొని ఇండస్ట్రీలో నిలదొక్కుకున్నారు. అలాంటి వారిలో కోలీవుడ్ నటి వరలక్ష్మి శరత్ కుమార్ కూడా ఉన్నారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన 'తెనాలి రామకృష్ణ' సినిమాతో టాలీవుడ్ కు ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత వచ్చిన 'క్రాక్' సినిమాలో జయమ్మ పాత్రతో దుమ్ములేపింది. ఆ సినిమా కూడా సూపర్ హిట్ కావడంతో.. వరలక్ష్మి టాక్ ఆఫ్ ది టౌన్ అయ్యింది. బ్యాక్ టూ బ్యాక్ మరో హిట్టు కూడా ఖాతాలో పడడంతో గోల్డెన్ లెగ్ గా మారిపోయింది. అల్లరి నరేష్ మూవీ 'నాంది'లో పవర్ ఫుల్ లాయర్ గా నటించి అదరగొట్టింది. సినిమాకు ఆయువు పట్టుగా ఉన్న ఆమె రోల్.. ఎంతో ఆకట్టుకుంది. దీంతో.. డైనమిక్ లేడీ క్యారెక్టర్ కు వరలక్ష్మినే ఫస్ట్ అండ్ బెస్ట్ ఛాయిస్ గా మారిపోయింది. ఈ సక్సెస్ జర్నీ కంటిన్యూ చేస్తూ.. బాలయ్య-గోపీచంద్ మలినేని కాంబోలో రాబోతున్న ఓ సినిమాలో వరలక్ష్మికి పవర్ఫుల్ రోల్ ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. అదేవిధంగా.. జాంబిరెడ్డి దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కిస్తున్న 'హను..మాన్'లోనూ ప్రత్యేక పాత్రకు తీసుకున్నట్టు సమాచారం. మొత్తానికి.. తనదైన యాక్టింగ్ కు సక్సెస్ కూడా తోడవడంతో.. వరలక్ష్మి టాలీవుడ్ గోల్డెన్ లెగ్ గా మారిపోయిందని అంటున్నారు.




# ఒక్క 40 రూపాయలు ఇవ్వండి ప్లీజ్:రాశీఖన్నా

కరోనా మహమ్మారి దేశ ఆర్థిక వ్యవస్థపై తీసిన దెబ్బ సాధారణమైంది కాదు. దాదాపు కోటి మంది ఉద్యోగాలు కోల్పోయారు. 97 శాతం మంది ప్రజల ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది. పేద వర్గాల పరిస్థితి దయనీయంగా మారిపోయింది. ఇక కూడూ గూడూ లేనివారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిపోయింది. వీరికి గతంలో మాదిరిగా కనీసం భోజనం కూడా దొరకట్లేదు. ఇలాంటి వారిని ఆదుకునేందుకు పలువురు మానవతా వాదులు ముందుకొస్తున్నారు. అలాంటి వారిలో ప్రముఖ హీరోయిన్ రాశీఖన్నా కూడా ఉన్నారు. కరోనా వేళ కనీసం తినడానికి తిండి లేని అభాగ్యుల కడుపు నింపేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నారు రాశీ. ఇందుకోసం రోటీ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థతో కలిసి పనిచేస్తున్నారు. 'BE THE MIRACLE" పేరుతో ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఇందుకు సంబంధించిన విషయాలను సోషల్ మీడియా ద్వారా వెల్లడిస్తున్నారు. అభాగ్యుల ఆకలి తీర్చేందుకు అందరూ ముందుకు రావాలని కోరుతున్నారు రాశీఖన్నా. ఇందుకోసం ప్రతి ఒక్కరూ కేవలం రూ.40 ఇవ్వాలని కోరుతున్నారు. ఈ డబ్బులు డొనేట్ చేయడం ద్వారా.. ఏ అండా లేనివారికి ఒక పూట భోజనం పెట్టి ఆకలి తీర్చినవారవుతారంటూ.. మోటివేట్ చేస్తోం ఈ క్యాంపెయినింగ్ ఉధృతంగా సాగుతోంది. రాశీఖన్నా పిలుపు అందుకున్న చాలా మంది డబ్బులు డొనేట్ చేసేందుకు ముందుకు వస్తున్నారు. 40రూపాయలు అనేది పెద్ద అమౌంట్ కాకపోవడం.. అది కూడా అభాగ్యుల ఆకలి తీర్చేందుకు చేస్తున్న ప్రయత్నం కావడంతో.. తమకు తోచినంత ఇస్తున్నారు. ఈ డబ్బులతో హైదరాబాద్ లో ప్రతి రోజూ దాదాపు 1200 మందికి భోజనం పెడుతున్నారు. రాశీఖన్నా ప్రయత్నాన్ని ఎంతో మంది అభినందిస్తున్నారు.



# సామ్ పెర్ఫార్మన్స్ కు ఫిదా అయిన మాస్ డైరెక్టర్..!



తెలుగు ప్రేక్షకులకు మాస్ సినిమాల రుచి చూపించిన దర్శకులతో వి.వి. వినాయక్ ఒకరు. హీరోయిజాన్ని ఎలివేట్ చేస్తూ మాస్ కథలను చెప్తూ కమర్షియల్ హిట్స్ అందుకున్నారు. ఒకానొక సమయంలో ప్రతి స్టార్ హీరో కూడా ఆయనతో ఒక్క సినిమా అయినా చేయాలని కోరుకున్నారు. 'దిల్' 'ఆది' 'ఠాగూర్' 'బన్నీ' 'లక్ష్మి' 'కృష్ణ' 'అదుర్స్' 'ఖైదీ నెం.150' వంటి సూపర్ హిట్స్ అందించారు వినాయక్. ఈ క్రమంలో ఎంతో మంది హీరోయిన్లతో వర్క్ చేసిన మాస్ డైరెక్టర్.. సమంత అక్కినేని పెర్ఫార్మన్స్ కు ఫిదా అయ్యారట. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ని హీరోగా పరిచయం చేస్తూ వినాయక్ తీసిన సినిమా "అల్లుడు శీను". ఇందులో బెల్లంకొండ సరసన స్టార్ హీరోయిన్ సమంత నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలోని ఓ సన్నివేశంలో సామ్ తన నటనతో సర్ప్రైజ్ చేసిందని వినాయక్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. "అల్లుడు శీను లో ఓ బ్యూటిఫుల్ సీన్ ఉంటుంది. అందులో సమంత కెమెరా వైపు తిరిగి కన్నీళ్లు పెట్టుకోవాలి. నేను షాట్ చెప్పిన వెంటనే గ్లిజరిన్ లేకుండా కళ్ళల్లోంచి నీళ్లు తీసుకొచ్చింది. అది చూసి నేను వండర్ అయిపోయాను" అని వివి వినాయక్ అన్నారు. అలానే 'ఫ్యామిలీ మ్యాన్ 2' లో సమంత పెర్ఫార్మన్స్ చాలా బాగుందని.. ఆమెకు ఫోన్ చేసి కూడా చెప్పానని దర్శకుడు తెలిపారు. ఇకపోతే 'ఇంటెలిజెంట్' సినిమాతో ఫ్లాప్ అందుకున్న వివి వినాయక్ మరో చిత్రాన్ని డైరెక్ట్ చేయలేదు. మధ్యలో దిల్ రాజు బ్యానర్ లో నటుడిగా 'శీనయ్య' అనే సినిమా స్టార్ట్ చేశారు. అయితే ఔట్ పుట్ ఆశించిన స్థాయిలో రాకపోవడంతో ప్రస్తుతానికి పక్కనపెట్టినట్లు తెలిపారు. వినాయక్ ప్రస్తుతం బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ను బాలీవుడ్ లో పరిచయం చేసే పనిలో బిజీగా ఉన్నారు. 'ఛత్రపతి' రీమేక్ తో వీరిద్దరూ హిందీ ఇండస్ట్రీలో అడుగుపెడుతున్నారు. భారీ స్కేల్ లో రూపొందనున్న ఈ చిత్రాన్ని త్వరలోనే సెట్స్ పైకి తీసుకెళ్లనున్నారు.

# 'మాలిక్' ఓటిటి రిలీజ్ పై స్పందించిన స్టార్ యాక్టర్..!

మలయాళం స్టార్ యాక్టర్ ఫాహద్ ఫాజిల్.. గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం లేదనే చెప్పాలి. ఇటీవలే 'అనుకోని అతిథి' అనే డబ్బింగ్ సినిమాతో ప్రేక్షకులను పలకరించాడు. కానీ త్వరలోనే పాన్ ఇండియా వైడ్ పరిచయం కాబోతున్నాడు. నిజానికి ఫాహద్ తెలుగు తప్ప మిగతా దక్షిణాది భాషలు తమిళ కన్నడ భాషల్లో పాపులర్ యాక్టర్. తన టాలెంట్ తో ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలలో కూడా అవకాశాలు అందుకుంటున్నాడు. ప్రస్తుతం ఫాహద్ కెరీర్లో ఫస్ట్ టైం పాన్ ఇండియా మూవీ పుష్పతో దర్శనమివ్వనున్నాడు. పుష్పలో ఫాహద్ ఓ ఇంపార్టెంట్ విలన్ రోల్ చేస్తున్నాడు. అంటే స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ తో ఢీకొనే క్యారెక్టర్ తో ఫాహద్ తెలుగులో డెబ్యూ చేయబోతున్నాడు. ఇంతవరకు ఫాజిల్ నటన గురించి మలయాళం తమిళం ప్రేక్షకులకే తెలుసు. పుష్పతో తెలుగుతో పాటు ఇతర భాషల వారు కూడా చూడనున్నారు. పుష్ప సినిమాలో తన క్యారెక్టర్ చాలా ఫ్రెష్ గా.. తను ఇంతవరకు చేయని డిఫరెంట్ రోల్ ఇది' అని చెప్పి ఇటీవలే ఆసక్తి పెంచేసాడు. అయితే తాజాగా తానొక పెను ప్రమాదం నుండి తప్పించుకున్నట్లు స్వయంగా తెలిపి షాకిచ్చాడు. పుష్పతో పాటు ఫాహద్ 'మలయాన్ కుంజు' అనే సినిమాలో నటిస్తున్నాడు. ఆ సినిమా షూటింగ్ సమయంలో పెద్ద ఎత్తు నుండి కిందపడి అదృష్టవశాత్తు ప్రమాదం నుండి తప్పించుకున్నట్లు తెలిపాడు. తలకు దెబ్బ తగలకుండా చేతులు అడ్డు పెట్టడం వలన తలకు ప్రమాదం తప్పిందని.. కానీ ఈ ప్రమాదంలో తన ముక్కుకు గాయమై మూడు కుట్లు కూడా పడ్డట్లు చెప్పాడు. అలాగే తానిప్పుడు రెస్ట్ లో ఉన్నానని సోషల్ మీడియా లేఖలో పేర్కొన్నాడు. ప్రస్తుతం ఫాహద్ నటించిన మాలిక్ సినిమా డిజిటల్ రిలీజుకు రెడీగా ఉంది. మొన్నటివరకు ఫాహద్ మాలిక్ సినిమా ఓటిటి రిలీజ్ పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలొచ్చాయి. కానీ తాజాగా లేఖలో తాను మాలిక్ డిజిటల్ రిలీజ్ విషయంలో సంతృప్తిగానే ఉన్నట్లు క్లారిటీ ఇచ్చాడు.







## స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేడ్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్ధే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రోడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com